

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చీకటి రోజులే

- కాంగ్రెస్ వస్తే అభివద్ధి సంక్షేమ పథకాలు బంద్
- కాంగ్రెస్ కావాలా కరెంటు కావాలా
- అభివృద్ధిని చూసి ఓటు వేయాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చీకటి రోజులు తప్పవని, కాంగ్రెస్ పార్టీ మోసాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పాలకుర్తిలో భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రి ఎర్రబెల్లికి మహిళలు కోలాటాలు, బతుకమ్మలు, బోనాలు, డప్పు వాయిద్యాలతో స్వాగతం



పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు తో కలిసి ఎర్రబెల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివద్ధి సంక్షేమ పథకాలు రద్దవు తాయని తెలిపారు. 60 ఏళ్లగా కాంగ్రెస్ పాలనలో పడిన కష్టాలను మళ్లీ తీసుకురావద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి,

మిగతా2లో...



కాంగ్రెస్ పార్టీని ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తా..

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలారా, మోసాన్ని.. మోసంతోనే జయించండని, ఈ రమణారెడ్డి మెత్తటి మాటలకు లొంగి మోసపోకండని సిపిఐ బలపరిచిన భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎన్నికల ప్రచార చివరి పబ్లిక్ కార్నర్ మీటింగ్ ను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, అనంతరం నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లో గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ... భూపాలపల్లి ప్రజలారా, మోసాన్ని.. మోసంతోనే జయించండని, ఈ రమణారెడ్డి మెత్తటి మాటలకు, డబ్బులకు, మద్యం సీసాలకు లొంగి మోసపోకండని అన్నారు. వెంకటేశ్వరస్వామి చిత్రపటంతో పాటు ఒక్కో ఓటుకు మూడు వేలు, ఐదు వేలు ఇస్తున్నారని అవి తీసుకోండని, అవి మన సొమ్మేనని అన్నారు. పేదోడు పేదల కోసమే ఆలోచించి పనిచేస్తాడని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు నిన్ను బొంద పెట్టడం ఖాయమని ఎద్దేవా చేశారు. తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే, భూపాలపల్లిలోని జిల్లా ఆసుపత్రితో పాటు చిట్యాల, సింగరేణి, జెన్కో ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు కల్పించి, ఖాళీగా ఉన్న అన్ని విభాగాల వైద్య పోస్టులను భర్తీ చేయిస్తారని అన్నారు. ఎంఆర్ఐ, సిటీ స్కాన్ లాంటి అత్యధిక పరికరాలను ఆసుపత్రుల్లో ఉండే విధంగా చూస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఇచ్చిన హామీలన్నింటినీ దేవుడు సాక్షిగా అమలు చేస్తానని నియోజకవర్గ ప్రజలకు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తూ, ప్రజలందరి ఆత్మగౌరవాన్ని కాపాడుతానని, నిజాయితీగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటంగూరి రామ్ నరసింహారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, వైయస్సార్టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, సీనియర్ నాయకుడు బుర్ర కొమురయ్య పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, ఎన్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తోపాటు పలువురు

మిగతా2లో...



పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- 5.08 లక్షల ఓటర్లు
- 12 రకాల గుర్తింపు కార్డులతో అవకాశం
- 2,300 మంది పోలింగ్ సిబ్బంది
- నేడూ పోస్టల్ బ్యాలట్‌కు అవకాశం
- హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో భాగంగా నవంబర్ 30వ తేదీన జరగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హన్మకొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం సాయంత్రం హన్మకొండ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో 5 లక్షల 8 వేల 347 మంది ఓటర్లున్నారన్నారు. ఇందులో పరకాల నియోజకవర్గంలో 2 లక్షల 21 వేల 436 మంది ఓటర్లున్నారని, పురుషులు 1 లక్షా 8 వేల 280 మంది ఓటర్లు కాగా, మహిళలు 1 లక్షా 13 వేల 154 మంది ఓటర్లున్నారన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 86 వేల 757 మంది ఓటర్లుండగా, ఇందులో పురుషులు 1లక్షా41వేల 666మంది, మహిళలు 1లక్షా45వేల9మంది ఓటర్లున్నారన్నారు. జిల్లాలో ఈ రెండు నియోజకవర్గాల్లో 56 వేల 752 ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీ చేశామన్నారు. నవంబర్ 30వ తేదీన పోలింగ్‌లో ఓటు హక్కును వినియోగించుకోవడానికి 12 రకాల గుర్తింపు కార్డుల్లో దేనినైనా వినియోగించుకోవచ్చన్నారు. పరకాలలో 96.52 శాతం, వరంగల్ పశ్చిమలో 89.12 శాతం ఓటరు సమాచార చిట్టీలను పంపిణీ చేశామన్నారు.

నేడూ పోస్టల్ బ్యాలట్‌కు ఛాన్స్..

ఎన్నికల విధులను నిర్వహిస్తున్న పోలింగ్ సిబ్బంది బుధవారం సైతం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోస్టల్ ఓటింగ్ చేయొచ్చని ఇందుకు ఎన్నికల కమిషన్ అనుమతినిచ్చిందని కలెక్టర్ చెప్పారు. అయితే ఫారమ్ 12 నమోదు చేసిన వారికే ఈ అవకాశముంటుందని తెలిపారు. ఫారమ్ 12 నమోదు చేయని వారికి కూడా అవకాశమిస్తే బాగుంటుందని

మిగతా2లో...

మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించండి

- మీ కష్టసుఖాల్లో తోడుంటా..
- కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ
- భూమిని సాగు చేసుకునే
- ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తాం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క

నవతెలంగాణ- ములుగు

నేను మీ ఇంటి ఆడబిడ్డను, మీ కష్టంలో, బాధలో తోడుగా ఉన్నానని, మీ యొక్క ప్రతి సమస్యలో నేను పోరాటం చేశానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె ములుగు ప్రాంతాన్ని అభివద్ధి చేస్తానని, మరొక సారి నాకొక అవకాశం ఇవ్వండి అని ఎమ్మెల్యే దనసరి సీతక్క ప్రజలను అభ్యర్థించారు. మంగళవారం ములుగు, మల్లంపల్లి, రాజేశ్వర్ పల్లి గ్రామాల్లో మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించగా అట్టి ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ



మహిళా ప్రధాన కార్యదర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే దనసరి సీతక్క విచ్చేసి మాట్లాడారు. సాగు చేసుకుంటున్న అన్ని వర్గాల ప్రజలకు పట్టాలు అందిస్తామని, రైతులకు ఎకరానికి ప్రతి ఏటా 15000 రూపాయలు, రైతు కూలీలకు 12000 రూపాయలు అందిస్తాం అని, రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందిస్తాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అటవీ హక్కుల చట్టం తెచ్చి అందరికీ పట్టాలు అందించారని,బిఆర్ఎస్ పార్టీ మాత్రం అటవీ అధికారులను ఉసిగొల్పి మన భూములను లాక్కునే ప్రయత్నం చేశారని పోడు భూముల తరుపున నేను అసెంబ్లీలో కూడా నా గళం వినిపించాను అని అన్నారు. పోడు భూముల రైతులందరికీ పట్టాలు అందించేలా

మిగతా2లో...



సీపీఐ(ఎం) అభ్యర్థికి బ్రహ్మరథం పట్టిన ప్రజానీకం

నవతెలంగాణ-వాజేడు

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ సాగిన ఎన్నికల ప్రచారంలో వాజేడు మండల ప్రజానీకం బ్రహ్మరథం పట్టారు. మంగళవారం వాజేడు మండలంలో భద్రాచల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య మండలంలో కష్ణాపురం, కడెకల్, చంద్రుపట్ల, పేరూరు, ధర్మవరం, చెరుకూరు, శ్రీరాంనగర్,గొల్లగూడెం గ్రామాల్లోని పుర విధుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామాలలో అశేష ప్రజానీకం ఘనంగా ఆహ్వానించి పూలమాలలతో సీపీఎం అభ్యర్థికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా అభ్యర్థి కారం పుల్లయ్య మాట్లాడుతూ... నియోజకవర్గాన్ని, వాజేడు మండలాన్ని అధికార, ప్రతిపక్ష పార్టీలు

మిగతా2లో...







అనుదినం... జనస్వరం

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం నవంబర్ 29, 2023 www.navatelangana.com

ఎన్ని కుట్రలు చేసినా సీతక్క గెలుపు ఖాయం

బీరెల్లి మాజీ సర్పంచ్ బెజ్జూరు శ్రీనివాస్



నవతెలంగాణ -తాడ్వాయి

ఎవరు ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేది కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క యే అని అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ములుగు ఎమ్మెల్యే సీతక్క మంత్రి అవుతుందని జోస్యం చెప్పారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

విలేకరులడిగిన ప్రశ్నకు ఎన్నికల సంఘం అనుమతి అవసరమన్నారు.

'పశ్చిమ'లో 100 శాతం వెబ్‌క్యాస్టింగ్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 245 పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరకాల నియోజకవర్గంలో 28 మంది అభ్యర్థులు పోటీలో వున్నారని, అందుకే రెండు కంట్రోల్ యూనిట్లను వినియోగిస్తున్నట్లు చెప్పారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థులున్నారన్నారు.

హెూం ఓటింగ్ 96.64 శాతం

హన్మకొండ జిల్లాలో పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో 96.64 శాతం హెూం ఓటింగ్ నమోదైనట్లు కలెక్టర్ తెలిపారు. పరకాలలో 98.34 శాతం, వరంగల్ పశ్చిమలో 95.18 శాతం హెూం ఓటింగ్ నమోదైందన్నారు.

2,300 మంది పోలింగ్ సిబ్బంది

హన్మకొండ జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో 2,300 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు కలెక్టర్ వివరించారు. పరకాల నియోజకవర్గంలో 281 మంది పోలింగ్ అధికారులు, 281 మంది సహాయక పోలింగ్ అదికారులు, 562 మంది పోలింగేతర అధికారులు ఎన్నికల విధులను నిర్వహించనున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 294 మంది పోలింగ్, 294 మంది సహాయక పోలింగ్ అధికారులతోపాటు 588 మంది పోలింగేతర అధికారులు విధులను నిర్వహించనున్నారు. 174 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందన్నారు.

కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి

ఈనెల 30వ తేదీన ఎన్నికలు ముగియగానే డిసెంబర్ 3వ తేదీన ఎనుమాముల మార్కెట్ యార్డులో ఓట్ల లెక్కింపుకు సైతం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఇందుకుగాను 50 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 50 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 50 మంది మైక్రో అబ్జర్వర్లు విధుల్లో వుంటారన్నారు. విలేకరుల సమావేశంలో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, ఐ అండ్ పిఆర్ లక్ష్మణ్, డిఇ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చీకటి రోజులే

సంక్షేమ రంగంలో ముందుకు తీసుకువెళ్లాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవని, 24 గంటలు వ్యవసాయ రంగానికి నాణ్యమైన కరెంటు అందిస్తున్న బిఆర్ఎస్ కావాలా, మూడు గంటల కరెంటు ఇచ్చేందుకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్ కావాలా ప్రజలు నిర్ణయించుకోవాలని కోరారు. సీఎం కేసీఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేశానని అన్నారు. పాలకుర్తి ప్రాంతాన్ని టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దానని తెలిపారు. గ్రామపంచాయ తీలతో పాటు ఆవాస ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణాలతో పాటు లింకు రోడ్లను పూర్తి చేశానని, ప్రధాన రహదారులను పూర్తి చేశానని తెలిపారు. రైతులు పండించే వ్యవసాయ పంటలను కోతులు నాశనం చేస్తున్నాయని కోతుల నివారణ కోసం చర్యలు చేపట్టామని కోతులను ఏటూరునాగారం అడవులకు తరలించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. తెలంగాణలో అమలు అవుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు బోగస్ అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. పాలకుర్తి నియోజక వర్గం అభివృద్ధిలో అద్దంల తీర్చిదిద్దానన ప్రజలు అభివద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. కరోనా కష్టకాలంలో పాలకుర్తి ని యోజకవర్గ ప్రజలకు అండగా నిలిచానని, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ నుండి సేవా కార్యక్రమాలు అందించాలని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి కుట్టు శిక్షణ అందించామని, నిరు ద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు ఏర్పాటు చేశామని, గ్రామాల్లోని యువతి యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు అందజేశామని తెలిపారు. ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థికి బ్రహ్మారథం పట్టిన ప్రజానీకం

పూర్తిగా విస్మరించాయని అన్నారు. తనను గెలిపిస్తే అసెంబ్లీ లో ప్రజల పక్షాన పోరాడి సమస్యల పరిస్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు సంక్షేమ పథకాలను కమిషన్లకు అమ్ముకునే వారని, అధికారం కోసం పార్టీలు మారే వారని, వారికి ఓటు వేయడం ద్వారా వారు ఆస్తులు కూడా బెట్టుకోవడానికి ఉపయోగ పడుతుంది తప్ప ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని విమర్శించారు. భద్రాచల నియోజకవర్గం అభివద్ధి సిపిఎం పార్టీ ద్వారా సాధ్యం అవుతుంది. కావున సిపిఎం పార్టీని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. సిపిఎం కి ఓటు వేయడం అంటే తమ భవితకు బాటలు వేసుకోవడమే అని అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్,జిల్లా కమిటీ ఎండీ దావూడ్, రాజేష్, మండల కమిటీ సభ్యులు దామోదర్, దేవయ్య, కష్ణబాబు, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఇచ్చిన

హామీలన్నింటినీ అమలు చేస్తా..

కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేయాలి



గణపురం : కేసీఆర్ అవినీతి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో అంతం చేయాలని టీపీసీసీ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మం గళవారం మండలంలోని ఆయన స్వగ్రామం బుద్ధారం గ్రామంలో ప్రజా దీవెన యాత్రలో భాగంగా అక్కడికి వెళ్లిన గండ్ర సత్య నారాయణరావును గ్రామస్తులు ర్యాలీగా వచ్చి గజమాల వేసి సన్మానించారు. అనంతరం శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నేను మీ ఇంటి వ్యక్తినని.. మీలో ఒకడినని నేను మీరు అంటూ భేద భావం లేదనిమనమంతా ఒక్కటిగా తలచి.. 30న జరిగే ఎన్నికల్లోఒక్క ఓటు కూడా వధా పోనివ్వకుండా ప్రతి ఒక్క ఓటు చేతి గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుపై ఓటు వేసి విజయకేతనం ఎగిరేసేలా చేయాలని. కోరారు. ఓటు వేయడమే కాకుండా మరో 10 మందితో ఓటు వేయించాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఆగడాలను ఎండగడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పార్టీ నాయకుల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తానన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కెసిఆర్ కుటుంబం జైలుకు పోవడం ఖాయమని తెలిపారు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రమణారెడ్డి అవినీతి పాలనను అంతం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టీపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, సర్పంచ్ గండ్ర ఆగం రావు, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, నాయకులు నారాయణ, సంగయ్య, భాస్కర్, మాల భద్రయ్య, రవి, రాజేశ్వరరావు, సంపత్ రావు, సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించండి

కృషి చేస్తానని, నేను ఎవరి భూములు గుంజుకున్న చరిత్ర లేదని, అందరి భూముల్ని నేను కాపాడుతా అని అన్నారు. అర్హులైన అందరికీ పట్టా బుక్కులు అందించే బాధ్యత నాది అని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాగానే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్లస్థలాలు అందించి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అన్ని కులాలు, వర్గాలు సమానమే అని, ఏ ఒక్క వర్గానికి మద్దతు ఇచ్చే వ్యక్తిని కానని, సాగు చేసుకునే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామని అన్నారు. పోడు భూములకు కూడా పట్టాలు అందిస్తామని అన్నారు. కెసిఆర్ ధరణి పోర్టల్ తీసుకువచ్చి ప్రభుత్వ భూముల్ని దోచుకున్నారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్లతో దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్ట్ కట్టినం అని గొప్పలు చెప్పుకున్న కెసిఆర్ నాణ్యత ప్రమాణాలు లోపించి మూడేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్ట్ బీటలు వారడం కల్వకుంట్ల వారి అవినీతికి ప్రతీక అని అన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి మన తలాపున ఉన్న గోదావరి నీళ్లను తరలించడానికి కట్టిన ప్రాజెక్ట్ కూడా నాణ్యతతో కట్టకుండా లక్ష కోట్ల రూపాయలు దోచుకు పోయారని అన్నారు. రాష్ట్రాన్ని సోనియమ్మ ఇస్తే కల్వకుంట్ల కుటుంబం దోచుకుని మోసం చేసిందని అన్నారు. మోస పూరిత వాగ్దానాలు చేసే నాయకుల్ని నమ్మవద్దని, కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, ఎస్సి, ఎస్టీ లకు 6 లక్షల రూపాయలు కల్పిస్తాం అని, ఇండ్ల స్థలాలు లేని వారికి ఉచితంగా 250 గజాల ఇళ్ళ స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మిస్తామని అన్నారు. అసలు బిఆర్ ఎస్ పేదల కోసం సంక్షేమ పథకాలు ఇచ్చారా లేక పార్టీ కోసం ఇచ్చారో అర్థం కావట్లేదని అన్నారు. పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు పంచడం దారుణం అన్నారు. నియంత పాలనను అంతమొందించి పేదల పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. అలాగే గహలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు లబ్ధిదారుల ఎంపికలో బీఆర్ఎస్ కార్యకర్తలను ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలను, పార్టీ పథకాలుగా మార్చి పేదల అభివృద్ధికి అడ్డుపడ్డారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు చేసి సాగు చేసే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామని అన్నారు. జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

కేటీఆర్ ఒక రీలు... నేను ఒక రియల్ : సీతక్క

ఏటూరునాగారం ఐటిడిఏ : కేటీఆర్ ఒక న్యూస్ రీల్ లాంటివాడని నేను రియల్ గా ప్రజల మనిషిని అది తెలియక కేటీఆర్ ఏటూరు నాగారంలో పిట్టకూతలు కూయడం చాలా హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ ప్రాంతంలో రోడ్ షో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీతక్క రోడ్ షో లో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కేటీఆర్ నువ్వు వెళ్లిన 24 గంటలకే నా ప్రజలు ఏకమై నిన్ను ఎదిరించేలా ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటైన సమావేశాన్ని నువ్వు చూడాలన్నారు. నేను ప్రశ్నించే గొంతుకను ఈ ఐదు సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ అవినీతిని ఎండగడుతూ ప్రజల్లో నేను చైతన్యం తీసు కొచ్చానని అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న మీరే ఫామ్ హౌస్‌లో ఉంటూ కనీస మీ మంత్రులకు కూడా పరిమిషన్ ఇవ్వలేదని అన్నారు. కానీ నన్ను కలవలేదనడం సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. తాను నియోజకవర్గంలో ప్రజలకు అండగా ఉంటున్నానని అన్నారు. తాను ఒంటరిదానినని బీఆర్ఎస్ అవినీతి డబ్బును తీసుకొచ్చి కుమ్మరించిన మాత్రాన ప్రజలు తనవెంటే ఉంటారని అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో 80 సీట్లతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ ఇంటికి వెళ్లడం తప్పదని సీతక్క తెలిపారు. మాజీ మంత్రి జగన్ నాయక్ జిల్లా అధ్యక్షులు అశోక్, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి ఇరుసవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు చిటపట రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు అయోబ్ సీనియర్ నాయకులు వావిలాల ఎల్లయ్య సప్పిడి రాము, వంగపండ్ల రవి, బాలరాజు, సులేమాన్ రాధిక పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తాం : శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మహాదేవపూర్



ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం మంథనిలో విజయభేరి భారీ బహిరంగ సభ జరిగింది. ముఖ్యఅతిధిగా సినీనటీ, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయశాంతి హాజరయ్యారు. ఆమెకు ఏఐసీసీ సెక్రెటరీ, మాజి మంత్రి ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం -ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గంలో అనేక విద్యాలయాలు స్థాపించి చదువుకోవడానికి అవకాశం కల్పించాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీ,వ్యవసాయ డిగ్రీ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తాం అన్నారు. మంథని ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపితే చంపుతాం అంటూ రౌడీయిజం, గుండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా ముంపునకు గురవుతున్న వారికి పంట నష్టం ఇస్తామన్నారు. కరకట్టలు నిర్మిస్తామన్నారు. అంతకుముందు మాజి ఎంపీ కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో రూపొందించిన శ్రీధర్‌బాబును గెలిపించాలని కోరారు. నేరెళ్లలో ఇసుక లారీ ఘటన, లాయర్ వామన్ రావు దంపతులను నడిరోడ్డు పై నరికించి హత్య చేసిన ఘటన ,రైతులకు సంకెళ్లు వేసి నడిపించిన బీఆర్ఎస్‌ను గద్దె దించాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ తో పంటలు, గ్రామాలు మునిగిపోయాయి, మెడిగడ్డ ప్రాజెక్ట్ కుంగి పోయిందన్నారు. ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. కవిత లిక్కర్ స్కాం,దొంగలు అని తెలిసి మోడీ ఎందుకు వదిలేశారని ప్రశ్నించారు. సోనియా గాంధీకి తెలంగాణా రాష్ట్రాన్ని బహుమతిగా ఇవ్వాలి, కెసిఆర్ దించి కాంగ్రెస్‌ను గెలిపించాలి అని అన్నారు.

కొండ గొర్రె స్వాధీనం.. జూకు తరలింపు

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కామారం గ్రామంలో 5,6 రోజుల కొండ గొర్రె పిల్ల లభ్యం అయింది. వివరాల్లోకి వెళితే.. కామారం గ్రామానికి చెందిన గొత్తి కోయ గూడెంకు చెందిన కుంజ నందు తండ్రి ముత్తయ్య మేకలు మేపడానికి అడవికి వెళ్లారు. ఆ క్రమంలో మేకల మందులోకి ఐదారు రోజుల కొండ గొర్రె పిల్ల వచ్చి చేరింది. ఈ సమాచారాన్ని కుంజ నందు ఫారెస్ట్ అధికారులకు అందించగా వన్యప్రాణి విభాగం అటవీశాఖ అధికారి చౌకత్ అలి, ఫారెస్ట్ సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని కొండ గొర్రె పిల్లను స్వాధీనం చేసుకున్నారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వరంగల్ జూ పార్కుకు అటవీ శాఖ వన్యప్రాణి విభాగం అధికారి షౌకత్ అలీ, తరలించారు. కాగా మేకల కాపరి కుంజ నందును అటవీ శాఖ అధికారులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి స్వరూప రాణి, బీట్ అధికారి రమ్యకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
హనుమకొండ
బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

ఆర్టీసీ డ్రైవర్‌పై బీఆర్ఎస్ కార్యకర్తల జులుం

- రాత్రి 2 గంటల ప్రాంతంలో డ్రైవర్‌తో ఘర్షణ

నవతెలంగాణ-మట్టెవాడ

సోమవారం రాత్రి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బస్ డ్రైవర్ను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డగించిన ఘటన కలకలం సృష్టించింది. బస్సును అడ్డగించి బస్‌డ్రైవర్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు జులుంను ప్రదర్శించారు. నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వరంగల్‌కు వెళ్లే క్రమంలో వరంగల్ పోచమ్మమైదాన్ వద్దకు చేరుకోగా అప్పటికే అక్కడ గుంపులుగా ఉన్న బీఆర్ఎస్ యూత్‌విభాగం కార్యకర్తలురోడ్డుపై బైకులు పెట్టుకొని హల్‌చల్ సృష్టించడంతో డ్రైవర్ వారిని మందలించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో వారు డ్రైవర్‌తో ఘర్షణకు దిగుతూ ఇష్టం వచ్చినట్లు ధూషిస్తూ డ్రైవర్ సీటు పైకి ఎక్కి డ్రైవర్ను బయటికి లాగే ప్రయత్నం చేశారు. మిగతా కార్యకర్తలు దించి సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది. దీనికి సంబంధించిన వీడియో వాట్సాప్ లో వైరల్ అవ్వడంతో విషయం మంగళవారం బహిర్గతం అయింది. దీనిపై మట్టెవాడ సిఐ ఎస్ వెంకటేశ్వర్లును వివరణ కోరగా విషయం తమ దృష్టికి రాలేదని బస్ డ్రైవర్ ఫిర్యాదు చేయ దని వెల్లడించారు.



ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

- సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్



నవతెలంగాణ-సుబేదారి

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని,అందుకు అధికారులందరూ పారదర్శకంగా అంకితభావంతో పనిచేయాలని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణపై న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన జరగనున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఉంచాల న్నారు. ఎన్నికల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రలోభాలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.మద్యం, నగదు పంపిణీని కట్టడి చేయడంలో చివరి రెండు రోజులు కీలకమని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియను పూర్తి చేసినట్టు తెలిపారు. ఓటర్ వివరాలతో కూడిన స్లిప్పులను జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లో పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం ఏర్పాటుచేసిన సి-విజిల్ యాప్ పై ప్రజలకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫిర్యాదులను పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. సువిధ పోర్టల్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, తదితర వాటి కోసం వచ్చే దరఖాస్తులను వెంటనే పరిశీలిస్తూ గడువులోపు అనుమ తులను జారీ చేస్తున్నామన్నారు. ఎన్నికల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలి

- ప్రజాస్వామ్య పరిరక్షణకై కాంగ్రెస్‌ను గెలిపించాలి
- బీహెచ్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు



నవతెలంగాణ-హన్మకొండ

బీసీలతో సహా అన్ని వర్గాల ప్రజలను వంచించిన బిజెపి, బీఆర్ఎస్‌లను శాసన సభ ఎన్నికలలో ఓడించి బుద్ధి చెప్పాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్య క్షులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. బీసీ కుల గణన చేపట్టకుండా, పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టకుండా మోడీ బీసీలకు తీరని అన్యాయం చేశారన్నారు. మతవాద నియంతత్వ విధానాలతో కార్పొరేట్ శక్తులకు, భూస్వామ్య దోపిడీ వర్గాలకు ఊడిగం చేస్తూ సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ ప్రజాకంటక పాలన చేస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకులకు చరమగీతం పాడాలన్నారు. మోడీ కేసీఆర్ ప్రభుత్వాల విధానాలతో అవినీతి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆర్థిక అసమానతలు అంతులేకుండా పెరిగాయని ,బడుగు బలహీన వర్గాలపై మహిళలపై మైనార్టీల పై దాడులు నిత్య కత్యమైనాయని ప్రజలకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అమరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం అందని ద్రాక్షగా మారిందన్నారు. దళిత గిరిజనులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, యువతకు ఉద్యో గాలు, దళిత బంధు ,బీసీ బంధు, గిరిజన బంధు, గృహ లక్ష్మి పథకాలన్నీ కాగితాల పైననేయున్నాయని, విద్య, వైద్య సౌకర్యాలు కరువైనాయన్నారు. నాటి దొరల గడీల పాలనను తలపిస్తున్న పాలకులకు గుణపాఠం చెప్పేందుకు డబ్బు, మద్యం, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండ సీపీఐ, సీపీఎం, తెలంగాణజన సభ, బీసి సంఘాలతోపాటు వివిధ ప్రజాసంఘాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించేందుకు చైతన్యంతో ముందుకు రావాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

ప్రజా ఆశీర్వాదమే మళ్లీ గెలిపిస్తుంది : చల్లా





నవతెలంగాణ-పరకాల

ఈనెల 30న జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే బీఆర్ఎస్ పార్టీని, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆశీర్వదించి మళ్లీ చల్లా ధర్మారెడ్డిని గెలిపిస్తారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్‌కు చేరుకొని అంబేద్కర్ కు ఘన నివాళులర్పించి అనంతరం భారీ ర్యాలీతో బస్టాండ్ కూడలి వరకు చేరుకున్నారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో పరకాలను ఎంతో అభివద్ధి చేశానని, వచ్చే ఐదేళ్లలో అభివృద్ధి చేయాల్సింది యువత భవిష్యత్తు అని అన్నారు. ప్రతిఇంటి నుండి చదువుకున్న యువతీ యువకులకు నియోజకవర్గంలోని మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగం కల్పించే బాధ్యత నాదేనన్నారు. కాంగ్రెస్, బీజేపీపార్టీలు మోసపూరిత పార్టీలన్నారు. ఆరు గ్యారెంటీ కార్డులతో కాంగ్రెస్‌ప్రజలను మోసం చేయడానికి రాష్ట్రంలోకి వస్తుందని, ఆ గ్యారెం టీ ఆరు అంశాలు పేదోళ్ల బ్రతుకును మార్చే బాండ్ పేపర్ కాదు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి కి వయసు వచ్చినా పరకాల ప్రజల స్థితిగతులు తెలియదని, తన నాయకులు ఎవరో తెలి యదని రేవురికి రేవు, తావు తెలియదని ఎద్దేవా చేశారు. బిజెపి అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్‌రావు బీజేపీ నాయకులను నమ్మి పరకాల నుండి పోటీ చేస్తున్నారే తప్ప ఆయన వర్గమంతా ఇకనుండి ఖాళీయే... ఖాళీయే..! అన్నారు. వైద్యవృత్తిలో ఉండి సంపాదించినంత సంపదను తన నాయక వర్గాలతో ఖాళీ చేయించుకొని వెళ్లిపోవడం తప్ప మరేం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి మళ్ళీ వస్తుందని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల మనిషిని, ప్రజలకు ఏం కావాలో ఆలోచించి అందించే గొప్ప మనసున్న నేత మనకు ఉండడం గొప్ప వరమన్నారు. దేశంలోనే నిరుపేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్య మంత్రి ఏరాష్ట్రంలో లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో మీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా, మీ ఎమ్మెల్యేగా మరొకసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు కార్యకర్తలు వేల సంఖ్యలో అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

మా ఇల్లు కబ్జాచేసిన ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్... అందుకే పోటీ





- ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి గుర్రం జక్కయ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి / హన్మకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ మాఇంటిని ఖబ్జా చేసినందుకే ఆయనపై ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నానని గుర్రం జక్కయ్య 'నవతెలంగాణ'కు వివరించారు. 'దాస్యం'తో మాకు ప్రాణభయం వుందని, ఎన్నికల కోడ్ ఉల్లంఘించానని నాపై హన్మకొండ పోలీసులు కేసు పెట్టారని వాపోయారు. పరకాల సొంతవూరిని వదిలి బతుకుదెరువు కోసం హన్మకొండ పోచమ్మకుంటలో కిరాయికి వున్న జక్కయ్య, పక్కనే వున్న స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకున్నారు. ఆ ఇంటిని 'దాస్యం' అనుచరులు ఖబ్జా చేయడం, ఇందుకు పోలీసు అధికారులు సహకరించినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యేకు స్వయంగా కలిసి చెప్పినా పరిష్కరించలేదని, అందుకే ఆయనపై స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీకి దిగినట్లు చెప్పారు. గుర్రం జక్కయ్య ప్రచారరథాన్ని ఏర్పాటుచేసి, దానిపై ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ నా ఇంటిని కబ్జాచేశారని, అందుకే పోటీ చేస్తున్నానని ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రచారం చేస్తుండడంతో ఎన్నికలకోడ్‌కు భిన్నంగా ప్రచారం చేస్తున్నారని కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారని వాపోయారు. నాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తూనే వుంటానని 'నవతెలంగాణ'కు జక్కయ్య స్పష్టం చేశారు.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ నా ఇంటిని కబ్జా చేశాడని ఆరోపిస్తూ, ఆయనపై పోటీకి దిగిన స్వతంత్ర్య అభ్యర్థ గుర్రం జక్కయ్య కథ ఇదీ.. పరకాలకు చెందిన గుర్రం జక్కయ్య (72)కు ముగ్గురు కుమారులు. బతుకుదెరువు కోసం హన్మకొండకు వచ్చారు. హన్మకొండలోని పోచమ్మకుంటలో అద్దెకు వుంటూ జీవనం సాగించారు. పక్కనే కొంత స్థలాన్ని కొనుక్కొని ఇల్లు కట్టుకున్నారు. ఈ క్రమంలో స్థానికులు కొందరు ఆస్థలాన్ని ఆక్రమించుకునే క్రమంలో గొడవలు జరిగాయి. ఈ గొడవల్లోనే జక్కయ్య తన రెండో కుమారుడు చనిపోయాడు. ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ అనుచరులే కబ్జాదారులు కావడంతో స్వయంగా జక్కయ్య వెళ్లి ఆయన్ను కలిసి తన గోడు వెళ్లబోసుకున్నాడు. అయినా పరిష్కరించలేదని వాపోయారు. నాటి హన్మకొండ సిఐ పత్తిపాటి దయాకర్ సైతం ఖబ్జాదారులకు సహకరించాని ఆరోపించారు. పోలీసు ఉన్నతాధికారులను కలిసి నా ఇంటి ఖబ్జా వెనుక ఎమ్మెల్యేతో పాటు సిఐ ఉన్నాడని ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. దీంతో ఈ ఎన్నికల్లో తన ఇంటిని ఖబ్జా చేసిన ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌పైనే స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీకి దిగానని తేల్చి చెప్పారు. నా ఇంటి ఖబ్జా విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలియాలని ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి ప్రచారం చేస్తుండగా, ఎన్నికల కోడ్ ఉల్లంఘించానని పోలీసులు సోమవారం నా వాహనాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయంజరిగే వరకు పోరాడుతానని గుర్రం జక్కయ్య 'నవతెలంగాణ'కు వివరించారు.

కబ్జాదారులకు ఓటేయొద్దు.. : జక్కయ్య

భూములను కబ్జా చేసే వాళ్లకు ఒటేయొద్దని, మంచి నాయకులకు ఓటు వేయాలని గుర్రం జక్కయ్య దంపతులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

పోలింగ్ ముగిసే వరకు బార్, వైన్‌షాపులు బంద్



నవతెలంగాణ-మట్టెవాడ

ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్రావు, వరంగల్ డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ , జిల్లా అర్బన్ ఆఫీసర్ కే చంద్రశేఖర్ ల ఆదేశాల మేరకు పోలింగ్ ముగిసే వరకు కిల వరంగల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బార్ వైన్ షాపులకు ఎక్సైజ్ అధికారులు మంగళవారం సీజ్ చేసినారు. ఎలక్షన్ కోడ్, డ్రై డే లో భాగంగా కిలా వరంగల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల 13 వైన్ షాపులు, 20 బార్లకు ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. ఎన్నికల పోలింగ్ ముగిసే వరకు షాపులు తిరిగి తెరవబడవని పోలింగ్ ముగిసిన అనంతరం తదుపరి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తిరిగి షాపులకు అనుమతి ఉంటుందని కిల వరంగల్ ఎక్సైజ్ సిఐ చంద్రమోహన్ వివరాలు వెల్లడించారు.

స్వేచ్ఛగా ఓటేయండి.. పోలింగ్‌కు పూర్తి బందోబస్తు

- 4 వేల మంది సిబ్బంది, 1,700 మంది కేంద్ర బలగాలు
- డిసెంబర్ 4వరకు 144 సెక్షన్
- వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. మంగళవారం సాయంత్రం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగిం చుకునేలా భారీ బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. కమిషనరేట్ పరిధి లోని వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల, జనగామ, పాలకుర్తి, నర్సంపేట, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల్లో మొత్తం 2,126 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారని. ఈ ఎన్నికలను ప్రశాంతంగానిర్వహించడానికి డీసీపీస్థాయి నుండి హోంగార్డు స్థాయి వరకు మొత్తం 4 వేల మంది పోలీసు సిబ్బందిని నియమించడంతో పాటు 1,700 మంది కేంద్రసాయుధ పోలీసులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

రూ.12.33 కోట్లు పట్టివేత

ఈ ఎన్నికల్లో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా తనిఖీలలో ఇప్పటి వరకు రూ.12.33 కోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు కమిషనర్ తెలిపారు. రూ.55 లక్షల విలువైన మద్యం, గుడుంబాను స్వాధీనం చేసుకున్నామన్నారు. రూ.10 లక్షల విలువైన 500 కిలోల నల్లబెల్లం, పటిక, రూ.1.64 కోట్ల విలువైన 667 కిలోల గంజాయి, ఆరున్నర కిలోల బంగారం, కిలోన్నర వెండి ఆభరణాలతోపాటు ఓటర్లకు అందించేందుకు రూ.13 లక్షల విలువైన బహుమతులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కమిషనరేట్ పరిధిలో మొత్తం 842 కేసులు నమోదు చేశామన్నారు. ఇప్పటి వరకు 7,842 మందిని ముందస్తు అరెస్ట్ చేయగా, ఇందులో 579 మంది రౌడీషీటర్లున్నారన్నారు.

144 సెక్షన్ అమలులోకి..

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో మంగళవారం సాయంత్రం నుండి 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నామని, డిసెంబర్ 4వ తేదీ వరకు అమలులో వుంటుందని పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. ఇతర నియోజకవర్గాల నుండి ప్రచారానికి వచ్చిన నాయకులంతా వెంటనే తిరిగి వెళ్లిపోవాలని కోరారు. ఇతర కారణాలతో లాడ్జీలు, గెస్ట్‌హౌజ్‌లలో వుండేవారు సరైన ఆధారాలు చూపించాల్సి వుంటుందన్నారు. విలేకరుల సమావేశంలో డీసీపీలు రవీందర్, అబ్దుల్‌బారి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికి తెర... ప్రలోభాల ఎర

- తూర్పులో మూగబోయిన మైకులు
- రాత్రికి రాత్రే బయటకు రానున్న నోట్ల కట్టలు

నవతెలంగాణ-వరంగల్

శాసనసభ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం 5 గంట లకు ముగి యడంతో గుట్టుగా పంపకాలు కొనసాగుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఒక పార్టీకి చెందిన నేతలు ముందుగా వచ్చి ఓట్లు ఎన్ని ఉన్నాయని వివరాలు తీసుకొని తరువాత మరొకరువచ్చి కొంత తాయిలాలు అందిస్తారని చెప్పి వెళ్లడంతో కొంతమంది ఎప్పుడు వస్తారో ఏమి ఇస్తారోనని ఎదురుచూపులు తప్పటంలేదని గుసగుసలువినిపించాయి.ఎన్నికల నోటిఫకేషన్ వచ్చిన నుండి ప్రచార రథాలతో ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ పార్టీల అభ్యర్థుల పేర్లతో పాటలతో ప్రచారం హోరెత్తించారు. మంగళవారంతో ప్రచారం ముగియడంతో పాటు మైకులు మూగపోవడంతో తూ ర్పు నియోజకవర్గంలో నిశ్శబ్ద వాతావరణం ఏర్పడింది. రాత్రంతా తాయిళాలు, మద్యం పంపిణీ కొనసాగిందని, ప్రధాన రాజకీయ పార్టీలు మొదట ఒక పార్టీ ఓటుకు రూ.3 వేలు నగదు, మందు పంపిణీ చేస్తుందని, మరొక పార్టీ ఓటుకు రూ.4వేల చొప్పున ఇచ్చినట్లు, మొదట రూ.3 వేలు ఇచ్చిన పార్టీ మళ్లీ రెండోదాఫా ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్నికల్లో డబ్బు ఎంత ప్రాధాన్యంగా మారడంతో మొత్తం మీద ఓట్ల కోసం ఒక్కరోజు కోట్ల రూపా యల పంపిణీ జరిగిందని పలువురు చర్చించు కుంటున్నారు. పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ పలు డివిజన్ల లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో నెలకొన్నాయని, సోమవారం రాత్రి బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య కూడా గొడవలు జరిగడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎత్తుకు పైఎత్తులు, వ్యూహాలకు ప్రతి వ్యూహాలు రచించించుకున్నట్లు తెలుస్తోంది. రాత్రికిరాత్రే ప్రలోభాల పర్వం కొనసాగుతోందనే చర్చసాగుతోంది.

పోలింగ్ నిర్వహణకు అన్నిఏర్పాట్లతో సిద్ధం



- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణపై తీసుకుంటున్న చర్యలు, జిల్లావ్యాప్తంగా ఓటర్‌ల వివరాలు పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్, ఓటర్ గుర్తింపుకార్డులు, పంపిణీ, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్, సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్స్, ఈవీఎం కమిషనింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలు వివరించారు. పీఓ, ఓపీఓ, వివరాలు రిజర్వ్‌లో ఉన్న బీయూ, సీయూ వీవీప్యాట్స్, కంట్రోల్ రూమ్ ఫిర్యాదులు ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ సర్వీస్ ఓటర్స్ వీడియో కెమెరా వెబ్ కాస్టింగ్ సిసి టీవీ డిస్ట్రిబ్యూటింగ్ రిసెప్షన్ కౌంటింగ్ సెంటర్స్ పోలింగ్ నిర్వహణ ప్రదేశాలకు 144 సెక్షన్ అమలు చేయుట పూర్తి సమాచారాన్ని తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు నుండి ఎన్నికల ప్రచారం ముగిసిందని తెలిపారు. ఇక ఎలాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదన్నారు. 'స్థానికేతరులు నియోజకవర్గాలను వదిలివెళ్లాలని, సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషిద్ధం. టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్‌వర్క్‌ల్లో ప్రచారం నిషిద్ధం. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం ఉందని, ప్రచారానికి సంబంధించి ఎలాంటి ప్రదర్శనలు చేయరాదని, పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్‌పోల్స్ నిషేధం ఓటరు స్లిప్పుల్లో పార్టీల గుర్తులు, అభ్యర్థుల పేర్లు ఉండకూడదన్నారు. పోలింగ్‌స్టేషన్లలో మొబైల్ అనుమతి లేదని కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల పోలింగ్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టామని అన్నారు. ఓటుహక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలన్నారు. ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరగకుండా నిత్యం ఎఫ్ఎస్‌టీ , ఎస్ఎస్‌టీ బృందాలతో అను నిత్యం పర్యవేక్షించడంతో పాటు ప్రతి మండలానికి క్విక్ రెస్పాన్స్ టీంలను నియమించడం జరిగిందన్నారు. వరంగల్ జిల్లాలో 791 పోలింగ్ స్టేషన్లో 756608 ఓటర్స్ ఉన్నారని 401 లొకేషన్స్ ఉన్నాయని తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డ్స్ 94289గాను ఇప్పటికే 94285 పంపిణీ చేశామని ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ చేయుటలో భాగంగా ఇప్పటివరకు 98శాతం ఓటర్స్‌కు అందించామన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించడం కొరకు కావలసిన 12గుర్తింపు కార్డులు గురించి తెలియజేశారు. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడం కొరకు జిల్లా కలెక్టర్ కేంద్రంలో సౌకర్యవంతంగా వినియోగించుకుంటున్నారని క్షేత్రస్థాయిలో చిన్నచిన్న సమ స్యలు తలెత్తినా నివృత్తి చేసుకొని ఇప్పటి వరకు 85 శాతం మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించడానికి గల నిబంధనలు, కౌంటింగ్ ఏజెంట్ల నియామక నిబంధనలను,, ఆర్ఓల బాధ్యతలు, మీడియా సెంటర్ ఏర్పాట్లు, సిసి కెమెరాల ఏర్పాటు, ఈ వీఎం లను భద్రపరిచే స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు, భద్రత చర్యలు, వీడియోగ్రఫీ, ఫైర్‌సేఫ్టీ చర్యలు, తదితర విషయాల పై కలెక్టర్ వివరించారు. ఓట్ల లెక్కింపు విధులు నిర్వ హించే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇస్తున్నట్లు, కౌంటింగ్ రూమ్, స్ట్రాంగ్ రూముల వద్ద ఎలా ఉండాలి, సీసీ కెమెరాలు ఏర్పాటు, వీడియోగ్రఫీ చేయడం, పటిష్ట భద్రత చర్యలు, తదితర అంశా లపై అధికారులకు సూచనలు చేశామన్నారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు కషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

60వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధిస్తా : ఎర్రబెల్లి



- రూ.1000కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా
- ఎర్రబెల్లి ట్రస్ట్‌తో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాం
- పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-రాయపర్తి

అసెంబ్లీ ఎన్నికల్లో 60 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధిస్తున్నట్లు పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విధంగా మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గం అద్భుతంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. ఇతర నియోజకవర్గాల కంటే ఆదర్శనీయకవర్గంగా పాలకుర్తిని చూపవచ్చు అన్నారు. 40ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో మచ్చలేని నాయకుడిగా నిలుస్తూ ప్రజలకు సేవలందిస్తున్నానని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ మొదట్లో మంత్రి పదవి ఇస్తా అంటేవద్దని నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమని రూ.1000 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపట్టి విజయవంతంగా పూర్తి చేసినట్లు వివరించారు. గ్రామాలను, మండల కేంద్రాలను అభివృద్ధి చేసి చూపించా అని పేర్కొన్నారు. వల్మిడిగుట్టను, పాలకుర్తిగుడిని, రూ.15కోట్లతో సన్నూరు వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేశానన్నారు. పాలకుర్తిలో హరిత హోటల్, సేవాలాల్ భవన్ నిర్మించబో తున్నట్లు తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరును అంది స్తున్నామన్నారు. ప్రజలు కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. 'ఎర్రబెల్లి' చారిటబుల్ ట్రస్ట్ సేవాసంస్థ స్థాపించి కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందించనన్నారు.మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేసి మహిళ అ భ్యున్నతి కోసం కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు.నిరుద్యోగ యువతకోసం ఉద్యోగమేళాలు ఏర్పాటు చేసి వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న అన్నారు. లైసెన్స్ మేళా ఏర్పాటు చేసి వాహనదారులకు లైసెన్సులు అందించడం జరిగిందన్నారు.

ప్రాణహిత నదిపై బాబ్లీ ప్రాజెక్టు కడితే మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదికి కేవలం 6 నుండి 8 టీఎంసీల నీరు అందుతుంది దాంతో తెలంగాణ ఎడారి అవుతుంద ని బాబ్లీ ప్రాజెక్టు ప్రాంతానికి వెళ్ళి నిరసన చేసి కేసుల పాలు కావడం కూడా జరిగిందని గుర్తుకు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రజా పోరాటాలు వేసి.. సేవాకార్యక్రమాలు చేస్తూ దయన్నగా నిత్యం మీ మధ్య లోనే ఉంటున్నానన్నారు. ప్రజలు ఆలోచించి ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో గులాబీ విజయ పతాకాన్ని ఎగరవేయాలని కోరారు.

దగాకోరు రేవంత్ రెడ్డి ..

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దగాకోరు, చీటర్ అని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే సీట్లను డబ్బులకు అమ్ముకున్న వ్యక్తి లీడర్ ఎలా అవుతాడని ప్రశ్నించారు. 60 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు.

కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎర్రబెల్లికి ప్రత్యర్థిగా నిలబడే పరిస్థితులు లేనప్పుడు అమెరికన్ నుండి కొందరిని తీసుకువచ్చి డబ్బులకు ఎమ్మెల్యే సీటు అమ్ముకొని పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టడం నీచ రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ప్రజాపాలన పాలన తెలియనివారు ఎన్నికల బరిలో నిలవడం సరికాదన్నారు. దయన్న ఎప్పుడు ప్రజల మనిషి అని ప్రజలే దయన్నను గుండెలో పెట్టుకొని చూసుకుంటారని తెలిపారు.

ఈ సమావేశంలో అభివృద్ధి కమిటీ మండల చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ నాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కు మార్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ సురేందర్ రావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మహిళా నాయకురాలు వనజారాణి, నర్మదా, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం బంద్

- **మూగబోయిన మైకులు**

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణలో జరుగుచున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 30న జరిగే ఎన్నికల నియమావళి ప్రకారం రెండు రోజుల ముందే ప్రచారాన్ని బంద్ చేశారు. గత 15 రోజులుగా మారు మ్రోగిన మైకులు ఒక్కసారిగా మూగబోయి. ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ముగియడంతో రాజకీయ పార్టీలు సాయంత్రం ఐదు గంటలకి ప్రచారానికి ముగింపు పలికాయి. ప్రచార కార్యక్రమాలు ముగియడంతో రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారు. నియోజకవర్గంలోని వైన్ షాపులను ఎక్సైజ్ శాఖ అధికారులు మూడు రోజులపాటు సీజ్ చేశారు. ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత నియోజకవర్గంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఏలాంటి ప్రచారాలు, సమావేశాలు, సభలు నిర్వహించిన చర్యలు తప్పవని, కేసులు నమోదు చేస్తామని ఎన్నికల రిటైనింగ్ అధికారి రోహిత్ సింగ్ తెలిపారు.

పాలకుర్తిలో గూలాబీ జెండాదే విజయం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-దేవరుప్పుల



అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలిచాయని అందుకే ప్రజలు మరోసారి సీఎం కేసీఆరే అని పాలకుర్తి నియోజకవర్గంలో అధిక మెజార్టీతో బీఆర్ఎస్ గెలుస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో ఆయన పర్యటించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో దేవరుప్పుల గ్రామంలో డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటాలు, బ్రతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. వృద్ధులను, పిల్లలను, మహిళలను పలకరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరుసార్లు ఏఅవినీతి మచ్చ లేకుండా గెలిచిన నాయకుడినని, మీరు ఇచ్చిన ఆశీర్వాదంతో మంత్రి పదవిని కూడా నిర్వర్తించానని, మీ నియోజకవర్గ అభ్యర్థికి మంత్రి పదవి అంటే అది మీకు ఇచ్చిన గౌరవమేనన్నారు. నేను గెలవనని కాదు, ఇంతకుముందు కన్నా ఎక్కువ మెజారిటీతో గెలువాబోతున్నానని, సీఎం కేసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాబోతున్నాడు, నేను మళ్ళీ మంత్రిని అయితానన్నారు. కరోనా సమయంలో లక్ష రూపాయలు ఉన్న రెమ్డేసివర్ ఇంజెక్షన్లు నియోజక వర్గంలో 2 వేల ఇంజెక్షన్లు పేదవారికి ఇప్పించానని తెలిపారు. ఇప్పుడు రైతు బంధును కూడా ఆపింది కాంగ్రెస్ అని, మళ్ళీ నన్ను గెలిపించి, భారీ మెజార్టీని అందించాలని కోరారు. 40 ఏళ్ల నా రాజకీయ జీవితాన్ని మీకే (ప్రజలకే) అంకితం చేశానని,నా కుటుంబ సభ్యుల కంటే మీ మధ్యనే ఎక్కువ కాలం గడిపానని, ప్రతీ మండల గ్రామాల్లోని ప్రజలు తనను మంత్రి, ఎమ్మెల్యే కంటే దయన్నగానే తనను ఆప్యాయంగా పిలుచుకుంటారని తెలిపారు. ప్రత్యర్థి గురించి వాళ్ళ నాన్న, వాళ్ళ అత్తమామలు, ఆమె ఎక్కడి నుంచి వచ్చిందో కూడా ఎవరికీ తెలియదని, మీరు స్వయంగా 40 ఏళ్ల నుంచి నన్ను చూస్తున్నారని, ఎవరికి ఓటు వేయాలో మీరే తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మెన్ ఎన్.సుధాకర్ రావు, ఎన్నారై బీఆర్ఎస్ నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ పల్లా భార్గవి సుందర్ రాంరెడ్డి, ఎంపిటిసి తోటకూరి రేణుక కిష్టయ్య, సర్పంచ్ ఈదునూరి రమాదేవి నరసింహారెడ్డి, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

జనగామను సమగ్రాభివృద్ధి చేస్తా : బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా

నవతెలంగాణ-జనగామ



జనగామ ప్రాంతాన్ని సమగ్రాభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు మంగళవారం జనగామ పట్టణంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారు. జనగామను విద్యా, ఐటీ హబ్‌గా మారుస్తానన్నారు. అనేక రకాల పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. జనగామ పట్టణ ప్రజలు నీళ్ల కొనుగోలు చేసి తాగకుండా నీటి శుద్ధిని నిర్వహిస్తానన్నారు. పట్టణాన్ని మరింత సుందరీకరణ చేసేందుకు పార్కులు నిర్మిస్తానన్నారు. మోసపు మాటలు చెబుతున్న బీజేపీ, కాంగ్రెస్ వాళ్లను నమ్మొద్దన్నారు. తాను జనగామ ప్రాంత ప్రజలతో ఎల్లప్పుడూ కలిసి ఉంటానని కారు గుర్తుకు ఓటేసి తమను గెలిపించాలని కోరారు. జనగామ ప్రాంత అభివృద్ధి టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డితోనే సాధ్యమవుతుందని తెలంగాణ కమీడియన్ గాయకుడు బిత్తిరి సత్తి అన్నారు. ప్రచారం చివరి రోజు పల్లా రాజేశ్వర్ రెడ్డి ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కొమురవెల్లిలో మల్లన్న జనగామలో పల్లన్న అన్న నినాదంతో బిత్తిరి సత్తి ప్రజల్లో ఉత్తేజాన్ని నింపారు.ఈ సందర్భంగా బిత్తిరి సత్తి మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి సీఎంగా గెలిచి హ్యాట్రిక్ కొట్టనున్నారన్నారు. ప్రజల అభిమాని ప్రజల మధ్యలో ఉండే పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు. జెడ్పీ చైర్మన్ పి.సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో ప్రజలు విరక్తి చెందారు

- **భావోద్వేగంతో కంటతడి పెట్టిన కాంగ్రెస్ అభ్యర్తి సింగపురం ఇందిర**

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



కేసీఆర్ ప్రజావ్యతిరేఖ పాలనలో ప్రజలందరూ విరక్తి కలగడంతో, రాబోయేది కాంగ్రెస్ పార్టీయేనని కాంగ్రెస్‌లో ఎక్కువ సంఖ్యలో చేరుతున్నారని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మంగళవారం నియోజక వర్గంలో పలు గ్రామాల నుంచి కాంగ్రెస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలని అందరూ ఆకాంక్షిస్తున్నారన్నారు. ఇంత వరకు చేసిన ప్రచారంలో భాగంగా ప్రజల కష్టాలు తెలుసుకున్నానని, కుటుంబంలో ఓ సభ్యురాలిగా తనను గౌరవించారని భావోద్వేగంతో కంటతడి పెట్టారు. ఎక్కడకెళ్ళినా మహిళలు తనను ఆప్యాయతను చూపారని తెలిపారు. ఏదో ఆశించి రాజకీయాల్లోకి రాలేదని, ప్రజల పక్షాన నిలిచి సమస్యల్ని పరిష్కరించేందుకు వచ్చానని అన్నారు. రచ్చబండతో ప్రజలతో మమేకమైన తీరుతో అనేక సమస్యలు తెలిపారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలు నమ్మొద్దన్నారు. విపరీతమైన మద్యం దుకాణాలతో కుటుంబాలు రోడ్డున పడేసిన ప్రభుత్వం రాజ్యమేలుతోందన్నారు. తనను ఆశీర్వదించి అవకాశమిస్తే రాష్ట్రంలోనే ముందువరుసలో అభివృద్ధిసంక్షేమంలో నిలబెడతానని, ప్రజల పక్షాన నిలబడి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

స్థానికంగా ఉంటా... సమస్యలను పరిష్కరిస్తా...

- **మళ్లీ కాంగ్రెస్ వస్తే నమలకుండానే మింగేస్తరు**
- **గెలిచిన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తా...**
- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి**

నవతెలంగాణ-నర్మెట్ట



జనగాను నియోజకవర్గ ప్రజలకు స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్మెట్ట మండల కేంద్రంతో పాటు ఇప్పలగడ్డలో పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై మంగళ హారతులతో పూలుచల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుంటూ ప్రణాళిక బద్ధంగా త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్మికులు సంక్షేమానికి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేసే బాధ్యత నాదే అని చెప్పారు. సిద్ధిపేటకు దీటుగా జనగామను అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో అర్హులైన వారందరికీ గెలిచిన నెల రోజుల్లో పెన్షన్స్ మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. సొంత ఆస్తులను కాపాడుకోవడానికి ఊసరవెల్లి మాదిరి పార్టీలు మారే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రజలకు సేవ ఏం చేస్తాడని మండిపడ్డారు. ఇప్పలగడ్డ గ్రామ సర్పంచ్ నేరటి సుధాకర్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పీటీసీ శ్రీనివాస్,జెడ్పికోఆప్షన్ నెంబర్ ఎండి గౌస్, నర్మెట్ట సర్పంచ్ కమలాకర్ రెడ్డి, నర్మెట్ట, తరిగొప్పుల బీఆర్ఎస్ కన్వీనర్ పెద్ది రాజి రెడ్డి, రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు సుధాకర్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ వచ్చిన తర్వాత ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం**

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



రాష్ట్ర సుసంపన్నం చెందాలటే పల్లెలు, వ్యవసాయం బాగుండి పచ్చగా ఉంటేనే ప్రతి ఒక్కరికి ఉపాధి లభిస్తుందని వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందన్నారు. ఈ పదేళ్ల పాలనలో ఏ ఒక్క ఏడాది పంటలు ఎండిపోలేదంటే తెలంగాణ సాధించిన ప్రగతని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వచ్చిన తర్వాతే.. ఇంతటి మహత్తర అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని శివునిపల్లి, చాగల్, స్టేషన్‌ఘనపూర్ డివిజన్ కేంద్రంలో, నమిలిగొండ గ్రామంలో కడియం కూతుర్లు కడియం కావ్య, రమ్య ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల కరెంటిచ్చి దుబారా చేస్తూ, రైతులను సోమరిపోతులుగా చేస్తున్నారని రేవంత్ రెడ్డి అంటున్నారని, తప్పుదారి కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటేస్తే ఆగమైపోతామని కరెంటు కావాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి విజ్ఞప్తి చేశారు. ప్రమాద బీమాతో రైతుకు తక్షణమే రూ. 5లక్షల అందిస్తున్నామని, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందిస్తున్నామని,పంటరుణాలు మాఫీ చేశామని, మిగిలిన రుణమాఫీ పదిహేను రోజుల్లో మాఫీ అవుతాయని రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఏ ఒక్క రాష్ట్రంలో తెలంగాణలో అమలవుతున్నట్లుగా పథకాలను ఒక్కటి కూడా ఇవ్వడం లేదన్నారు. గారెంటీ లేని పార్టీలకు ఓటేసి గందరగోళంలో పడవద్దని సూచించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్ల రాష్ట్ర ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, ఆకుల కుమార్, బూర్ల శంకర్, సర్పంచులు పోగుల సారంగపాణి, సురేష్ కుమార్, ఉప్పల స్వామి, ఎంపిటిసి రజాక్, గుర్రం రాజు, నర్సింహులు, ఏఎంసి వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, మోటం ప్రభాకర్, రంగన్న, రామక్రిష్ణ, అభ్యుదయ సంఘం నాయకులు పోశాల క్రిష్ణ, కిషోర్, డైరెక్టర్లు తోట సత్యం, చిగురు సరిత, మాజీ ప్రజా ప్రతినిధులు గుర్రం ఫాతి కుమార్, ఉప సర్పంచ్ చందు, హరిక్రిష్ణ నర్సయ్య, బూర్ల రాజు, పొన్న రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి బీఅర్ఎస్, బీజేపీ కాంగ్రెస్‌లను ఓడించండి

- **సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి కనకా రెడ్డి**

నవతెలంగాణ-జనగామ





అవినీతి బీఅర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించండి అని సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి ప్రజలను కోరారు. ప్రచారం చివరి రోజు మంగళవారం జనగామపట్టణంలోని బానపురం,బీరప్పగడ్డ, కురుమ వాడ, నాగులకుంట, గుండ్లగడ్డ, ధర్మకంచ, చాల సంఘం,గిర్నిగడ్డ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోకు కనకా మాట్లడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఉద్యమిస్తున్న రైతాంగ ఉద్యమ నేత మోకు కనకారెడ్డి సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి మీ ప్రతినిధినిగా అసెంబ్లీకి పంపించాలని కోరారు. ప్రజలు ఆదరించి గెలిపిస్తే అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు డబల్ బెడ్‌రూంలు అందిస్తామన్నారు.జనగామ పట్టణంలో స్వచ్ఛమైన మంచినీరును, ఉపాధికి ఇండస్ట్రియల్ క్యారిడార్, పట్టణంలో మహిళా పోలీస్‌స్టేషన్, పట్టణంలో ఒకటో వార్డులోని అంబేద్కర్ కాలనీలో పార్కును అభివృద్ధి పరుస్తానన్నారు. రంగప్ప చెరువును పర్యటక కేంద్రంగా తయారుచేసి ట్యాంకు బండు మాదిరిగా మారుస్తానని, శాశ్వతమైన వరద నీటికి డ్రైనేజీని ఏర్పాటు చేస్తామని, ముస్లిం మైనార్టీలకు శాదిఖాన ఏర్పాటు చేస్తామన్నారు. కోతులను శాశ్వతంగా షామీర్పేట దగ్గర పార్కును ఏర్పాటు చేసి అందులో వాటికి ఆశ్రయాన్ని కల్పించి పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తానన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్, కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య, జనగాం సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్నే వెంకట మల్లయ్య, పందిళ్ళ కళ్యాణి, పల్లె లలిత, దూసరి నాగరాజు, బోట్ల శ్రావణ్, బిట్ల గణేష్, పాము కృష్ణ మూర్తి, బోకు భవాని, చీర రజిత, బూడిది అంజమ్మ, జ్యోతి, వరలక్ష్మి, సుగుణ, రేణుక, రజిత, విజయ, గంపల సురేష్, బాలు, అండాలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచార సభకు తరలిన తాటికొండ శ్రేణులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం ప్రచార సభకు మంగళవారం మండలంలోని తాటికొండ గ్రామం పార్టీ శ్రేణులతో కలిసి, వైస్ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి పెద్దయెత్తున ద్విచక్ర వాహనాలతో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, సానాది రాజు, ఉపసర్పంచ్ రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్టలో 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-నర్మెట్ట

ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో భాగంగా 29న 5 గంటల వరకు ఎన్నికల ప్రచారం ముగిసింది. ఈ రోజునుంచి 144 సెక్షన్ అమలవుతుంది. ఎక్కడ కూడా 4వ్యక్తులకు మించి ఉన్న వారి పై కఠిన చర్యలు ఉంటాయని నర్మెట్ట ఎస్ఐ కే.శ్రీకాంత్ అన్నారు. గ్రామాల్లో ప్రచార రథాలు, మీటింగ్‌లకు అనుమతులు లేవు అన్నారు.

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండలంలో ఎన్నికలు,కౌంటింగ్ ముగిసేంతవరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్ఐ బానోత్ వెంకన్న తెలిపారు. ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రం ఐదు గంటల వరకు తెరపడడంతో పోలీసుల ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేసి పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై బానోత్ వెంకన్న మాట్లాడుతూ మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, ఓటర్లు సహకరించాలని కోరారు. ప్రచారం ముగియడంతో రాజకీయ పార్టీలు ఇంటింటి ప్రచారాలు, ర్యాలీలు, ప్రదర్శనలు, సమావేశాలు ఈ నెల 30వ వరకు చేపట్టవద్దని పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల నిర్వహణకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





అభివృద్ధి చేసిన ఎర్రబెల్లిని ఆదరించాలి

- ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరించే నాయకుడు, పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావును వచ్చే ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఆదరించాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని చిన్నవంగర, పెద్దవంగర, గంట్లకుంట గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. తొలుత చిన్నవంగర ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్ ఇటీవల హరీష్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయన ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ తీర్థంపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 30నజరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి, మీ సేవకుడిగా పనిచేసే ఎర్రబెల్లిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజల సంక్షేమం, ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలుగా కష్టపడే నాయకుడు ఎర్రబెల్లికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. అత్తా కోడళ్ళు మాయమాటలు చెప్పి, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి చేసే నాయకులు కావాలా..? అమెరికా వెళ్ళే నాయకులు కావాలా..? ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఎర్రబెల్లి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు. పెద్దవంగరలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, గంట్లకుంట గ్రామంలో సీనియర్ నాయకులు పాలకుర్తి యాదగిరిరావు ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, పాకనాటి సునీల్ రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ పాకనాటి సోమారెడ్డి, సర్పంచ్ జలగం పద్మ శేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు విజయ్ పాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జలగం వెంకటయ్య, శివరాత్రి సోమనర్సు, జలగం యాకయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీలో కొత్త లక్ష్మీపురం, నరసాపురం గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షురాలు పొడుగు సుగుణ,మహబూబాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కుమారి ఆంగోత్ బిందు, ఎంపీపీ చేపూరి మౌనిక ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ నాయక్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో అధిక సంఖ్యలో చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-గార్ల



మండలంలోని సీతంపేట,పెద్ద కిష్టాపురం పంచాయతీలోని అంజనాపురం గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, బీఆర్ఎస్ నాయకులు బానోత్ రాజుల అధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. స్దానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియా గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు.

500 బైక్‌లతో ద్విచక్ర వాహనాల ర్యాలీ

బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియా గెలుపును కాంక్షిస్తూ ఎంపీపీ మూడ్ శివాజీ అధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం 500 ద్విచక్ర వాహనాలతో పట్టణ పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిటీసిలు శీలం శెట్టి రమేష్, గుండె బోయిన నాగమణి, కో ఆప్షన్ సభ్యులు ఖదీర్ బాబా,పి.రాధాకృష్ణ, జి.గణేష్,కట్టా రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు

- బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు



పాలకుర్తి ప్రజలను ఓటు అడిగే హక్కు నాకే ఉందని, ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ వారికి లేదని టిఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రచారం చివరి రోజు మంగళవారం సాయంత్రం భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాలేశ్వరం ద్వారా సాగునీరు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్తు, చెరువుల పూడికతీత, ఇంటింటికి తాగునీరు, రోడ్లు, బడులు, దేవాలయాల అభివృద్ధితో పలు సంక్షేమ పథకాలతో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. 1000 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి చేశానని, ఇప్పటికే తొర్రూరు మునిసిపాలిటీ కౌన్సిలర్లకు ఒక్కొక్కరికి కోటి యాభై లక్షల రూపాయల నిధులు రెడీగా ఉన్నాయని ఎన్నికల తర్వాత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. తొర్రూరులో వంద పడకల ఆసుపత్రి, పాలకుర్తిలో 50 పడకల ఆసుపత్రి తెచ్చుకున్నామని, ఇటీవల సీఎం పర్యటన జరిగిన సందర్భంలో నియోజకవర్గానికి 10 వేల ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. 22 వేల మంది యువతకు ఐదు కోట్లతో డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఊరికి 100మందిని ఎంపిక చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. రైతులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కోతులను నెల రోజుల్లో నియోజకవర్గంలో లేకుండా చేస్తానని, ఇప్పటివరకు 75 వేల కోతులను పట్టించి ఏటూరునాగారం అడవుల్లో వదిలి వేశామన్నారు. మరో ఆరు నెలల్లో నియోజకవర్గంలో 3,000 మందికి దళితబంధు, బీసీ బందు గిరిజన బందు వంటి పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి చేయడమే నేరమా అని ప్రశ్నించారు. దయాకర్ రావును వెన్నుపోటు పొడిచి, ఆయన మంచితనాన్ని ఆసరా చేసుకుని కొంత మంది దొంగలు డబ్బుకు ఆశపడి కాంగ్రెస్‌లో చేరారని ఆరోపించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అందరిని కాపాడుకునే ఎర్రబెల్లి దయాకర్ రావును ఈ ఎన్నికల్లో మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగముల సుధాకర్ రావు, అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ సోమేశ్వరరావు, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ఉక్కు కర్మాగారంపై ఊసే ఎత్తని ప్రధాని మోడీ

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మరిపెడ



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మానుకోట జిల్లాపర్యటనకు వచ్చి రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారం ఉక్కుకర్మాగారం పైన నోరు విప్పకుండా, యువత ఉపాధి పై ఊసే ఎత్తకుండా వచ్చి వెళ్లడం సిగ్గుచేటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సీపీఐ(ఎం) మండల విస్తృత సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్యతో కలిసి సాదుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇంటికొక ఉద్యోగం ఇస్తామని, ప్రతీ ఒక్కరి అకౌంట్‌లో 15 లక్షలు వేస్తామని చెప్పి తొమ్మిదేళ్ల కాలం గడిపి ఒక్కరికి కూడా ఉద్యోగ,ఉపాధి కల్పించని వారు ఏమొఖం పెట్టుకొని మానుకోట జిల్లాలో పర్యటించారని ప్రశ్నించారు..? తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతోందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో పాగా వేయాలని చూస్తున్న బీజేపీకి ఒక్క సీటు గెలవకుండా చేయాలని, డిపాజిట్లు లేకుండా చేయాలని మండిపడ్డారు. అంతేగాక జిల్లాలో కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పనిచేసిన ఎమ్మెల్యేలను ఓడించాలని కార్యకర్తలను కోరారు. కమ్యూనిస్టులు పోటీ చేయని వద్ద వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులకు సపోర్ట్ చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుండి వీరన్న, మండల నాయకులు బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, అల్లి శ్రీనివాస్ రెడ్డి, కందాల రమేష్, నల్లబోలు లక్ష్మారెడ్డి, పాల్వాయి దుర్గయ్య, కొండ ఉప్పలయ్య, బోడ పట్ల రాజశేఖర్, అలవాల యాకమ్మ, ఎల్లమ్మ, దొంతు సోమన్న, తదితరులు ఉన్నారు.

పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏరాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులు జిల్లా ఎన్నికల అధికారులతో పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ పంపిణీ, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలన్స్ టీమ్స్ పర్యటిస్తున్నాయని, ఎన్నికలలో పోలింగ్‌కు వినియోగించే వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసామన్నారు.ఎన్నికల్లో ఏర్పాటు చేసే రూట్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బంది వాహనాలకు జిపిఎస్‌ను వినియోగిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ సంగ్రామ్‌సింగ్ పాటిల్ మాట్లాడుతూ సాయంత్రం 5గంటల నుండి ప్రచారాన్ని నిలిపి వేయించడం జరిగిందని, నిఘాపెంచామని, నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్, ఎన్నికల తహసీల్దార్ పవన్ కుమార్, సిబ్బంది రంజిత్ పాల్గొన్నారు.

ఓటు హక్కు, ట్రాఫిక్ పై అవగాహన



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో ఓటు హక్కు వినియోగం ట్రాఫిక్ రూల్స్ పై శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు. మంగళవారం విద్యార్థులు పాఠశాల ఆవరణ నుంచి పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అవగాహన ర్యాలీలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ శ్యాం కుమార్ స్వయంగా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపల్ దాసరి మధు మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అవగాహన కార్యక్రమాలను స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ద్వారా ప్రతినెలా ట్రాఫిక్ అవగాహన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెల్మెట్ ధరించాలని, స్వీట్ బెల్టు పెట్టుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ తమతో పాటు తమ కుటుంబాన్ని రక్షించాలని అవగాహన కల్పించామన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్యా, డీజీఎం చేతన్ పాఠశాల డి.లక్ష్మీనారాయణ, పీఈటీ యాకన్న , సీసీప ఇంచార్జ్ భద్రు, శ్రీకాంత్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు సత్యానందం మృతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని దన్నసరి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరికంటి సత్యానందం గుండెపోటుతో మంగళవారం ఉదయం 4 గంటలకు మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మానుకోట జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అంబాటి మహేందర్‌రెడ్డి, కేసముద్రం కాంగ్రెస్ మండలాధ్యక్షులు అల్లం నాగేశ్వర్‌రావు వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట ఎంపీటీసీ బాలు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ మెంబర్ పోలేపాక నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయూబ్ ఖాన్, విజేందర్ రెడ్డి, చింతకుంట్ల యాదగిరి, బాలు నాయక్ తదితరులు ఉన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-టేకుమట్ల

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మండలంలోని భూర్నాపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం భూర్నాపల్లి గ్రామానికి చెందిన ముంజాల రాములు (55) అను వ్యక్తి తనకున్న 3 ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం కొనసా గించేవాడని, ఇటీవల వర్ష కాలంలో కురిసిన బారి వర్షాలకు వాగులు పొంగి వరి పంట పూర్తిగా నీట మునిగిపోవడం జరిగిందన్నారు. పత్తి పంట సరిగా దిగుబడి రాక పెట్టుబడి అధికంగా కావడంతో మనస్థాపనకు గురై సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి పడిపోవడం జరిగిందని, చికిత్స నిమిత్తం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కొరకు వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందడం జరిగిందన్నారు. కాగా మతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

- భూపాలపల్లి పట్టణానికి మాస్టర్ ప్లాన్
- అందుబాటులో ఉండి మరింత అభివద్ధి చేస్తా...
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి పట్టణానికి మాస్టర్ ప్లాన్ అమలవుతుందని నిత్యం అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణాలో పెద్ద నగరాల్లో ఒకటిగా అభివృద్ధి సాధించాలంటే కారును ఆదరించాలని అన్నారు. భూపాలపల్లి రాబోయే అయిదేళ్లలో రాష్ట్రంలో ప్రధాన నగరాలకు ధీటుగా అభివృద్ధి పరంగా ఎదిగే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. గ్రామ పంచాయతీగా ఉన్న భూపాలపల్లిని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూపాలపల్లి పట్టణంలో ఇంటర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, ఐటీఐ కాలేజీ, పీజీ సెంటర్ ఏర్పాటు, కార్పొరేట్ వైద్య విద్యకు ధీటుగా ప్రభుత్వ వైద్య విద్యకోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గోరికొత్తపల్లిని నూతన మండలంగా ఏర్పాటు చేయడం, రైతాంగం కోసం భూపాలపల్లి, చిట్యాలలో నూతనంగా మార్కెట్ కమిటీలు ఏర్పాటు చేసి నూతన మార్కెట్ యార్డులు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. భూపాలపల్లి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో ఉన్న ఫ్లోరైడ్ సమస్యను తీర్చడానికి గోదావరి జలాలను



ప్రత్యేక పైప్ లైన్ ద్వారా తరలించడం జరుగుతుందన్నారు. 135కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు,భూపాలపల్లి పట్టణంలో 960 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. భూపాలపల్లి ప్రధాన రహదారిని నలువైపులా విస్తరించి రోడ్డు మధ్య డివైడర్ తో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, భూపాలపల్లి పట్టణంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎస్పి కార్యాలయం, అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాగునీటి కోసం అనేక చెక్ డ్యామ్ లు ఏర్పాటు, పోడు భూముల కోసం పట్టాల పంపిణీ ప్రతి మండల కేంద్రానికి డబుల్ బీటీరోడ్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. రైతాంగం కోసం నియోజకవర్గం వ్యాప్తంగా అనేక గోడన్‌లు, సబ్ స్టేషన్ల నిర్మాణం అనేక మండలాల మధ్య రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం కోసం మండలాలని అనుసంధానం చేస్తూ వాగులపై వంతెనల నిర్మాణం చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో కూరగాయల మార్కెట్, సింగరేణి కార్మికుల కోసం 1000 క్వార్టర్స్, రామప్ప కాలనీల నిర్మాణం, బీసీ కులాల కోసం ఆత్మగౌరవ భవనాల నిర్మాణం ఆటో యూనియన్ కోసం స్థలం కేటాయింపు, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మొగుళ్ళపల్లి మరియు టేకుమట్ల మండలాల్లో నూతన పోలిస్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. వందలాది కోట్లతో మౌలిక వసతుల నిర్మాణం వందలాది కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, భూపాలపల్లి పట్టణంలో ప్రజల్లో భక్తి భావం పెంపొందించడానికి ఆ భగవంతుడు కపతో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. స్వంత నిధులతో జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా వేలాది మంది యువతకు డ్రైవింగ్ లైసెన్సులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాబోయే ఐదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో, కేసీఆర్ నాయకత్వంలో భూపాలపల్లిలో మైనింగ్ ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. భూపాలపల్లిలోని నిరుద్యోగుల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. భూపాలపల్లి ప్రాంతంలో ఉన్న ఇంజనీరింగ్ పట్టభద్రుల కోసం ఐటీ సెంటర్ ఏర్పాటు ఏర్పాటు చేస్తామన్నారు. దేవాదుల పైపులైన్ ను 38 డీబీఎంతో అనుసంధానం చేసి నియోజకవర్గంలో సంపూర్ణంగా సాగునీరు అందించడం జరుగుతుంద న్నారు. చిట్యాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్ ఏర్పాటు, రేగొండ, శాయంపేట, మొగుళ్లపల్లి ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లను 30 పడకల ఆస్పత్రిగా మార్చటం జరుగుతుందని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు, ప్రతి బీసీ కుటుంబానికి బీసీ బంధులను అందేలా చేయడం కషి చేస్తానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివద్ధి కోసం కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, లతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- సకాలంలో పోలింగ్ నివేదికలు జరిగేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం అంబేద్కర్ స్టేడియం లో సెక్టార్ అధికారులకు, పోలింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించడంలో సెక్టార్ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని , డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అప్పగించడం నుంచి పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి అప్పచెప్పడం వరకు చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఈవిఎం యంత్రాలు, పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సరి చూసి అందజేయాలని తెలిపారు. రిజర్వ్ పోలింగ్ సామాగ్రి, ఈవీఎం యంత్రాల సెక్టార్ అధికారుల వద్ద ఉంటాయని, పోలింగ్ సమయంలో సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈవీఎం యంత్రాలతో భర్తీ చేయాలని అన్నారు. పోలింగ్ నాడు సెక్టార్ అధికారులు ప్రైవేట్ వాహనాల్లో ఈవీఎం యంత్రాల, పోలింగ్ సామాగ్రి తరలించడానికి వీలు లేదని, ప్రభుత్వ వాహనాల్లో పోలీస్ భద్రత మధ్య సెక్టార్ అధికారులు పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం నుండి మాక్ పోలింగ్ నివేదిక, పోలింగ్ ప్రారంభం నివేదిక, ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం వివరాలను సకాలంలో అందజేసేలా సెక్టార్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.



పోలింగ్ ప్రారంభం కంటే ముందు తప్పనిసరిగా కంట్రోల్ యూనిట్ వద్ద మాక్ పోల్ వివరాలు క్లియర్ చేయాలని, వీవీ ప్యాట్ స్లిప్పులను బ్లాక్ కవర్ లో సీజ్ చేయాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్ల వివరాలను 17ఏ రీజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలైన ఈవీఎం యంత్రాలు, ఇతర పోలింగ్ సామాగ్రి, నివేదికలను రిసెప్షన్ కేంద్రంలో అందజేయాలని, రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ కేంద్రాల వారిగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి రిటర్నింగ్ అధికారి రమా దేవి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో 144 సెక్షన్ అమలు

- సిఐ మండల రాజు

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం

ఈనెల 30న జరిగే ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏటూరు నాగారం మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేసినట్లు సిఐ మండల రాజు మంగళవారం తెలిపారు. నేటి నుండి డిసెంబర్ 1వ తేదీ సాయంత్రం వరకు ఈ సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా తిరగవద్దని, రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు కానీ ప్లకార్డులు గాని చేత పట్టుకుని తిరగవద్దన్నారు. ధర్నాలు రాస్తారోకోలు ఊరేగింపులు టపాసులు కాల్చడం చేయరాదన్నారు. ఈ చర్యలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

'పుట్ట మధును భారీ మెజార్టీతో ఆదిరిస్తాం'

నవతెలంగాణ-పలిమెల

మంథనిలో జరిగే విజయభేరి సభకు వెళ్లే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో చాలామంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలే కాటారంలో జరిగే రోడ్ షోలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మదన్న జై మదన్నకే మా ఓటు అంటూ నినాదాలు హోరె త్తించారు. మధన్న రోడ్ షో నుండి వారికి కరచాలనం చేశారు. మిమ్మల్ని మేమే గెలిపించుకుంటామని పలిమెల మండల ప్రజలు సైతం మీ వెంటే ఉంటామని మధన్నకు భరోసా ఇచ్చారు. ఏది ఏమైనా వచ్చేది కేసీఆర్ ప్రభుత్వం అని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. 30న జరిగే ఎన్నికల్లో మధును భారీ



మెజార్టీతో ఆశీర్వదిస్తామని పలిమెల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు.



కాంగ్రెస్ పార్టీ కుట్రలను తిప్పికొట్టాలి

- మహాదేవపూర్ మండల బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-మహాదేవపూర్

కాంగ్రెస్ పార్టీ కుట్రలను తిప్పికొటాలని మహాదేవపూర్ మండల బీఆర్ఎస్ శ్రేణులు పిలుపునిచ్చాయి. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మంథని ప్రాంతంలో కలప స్మగ్లర్లను మాజీ నక్సలైట్లను పల్లెలకు పంపిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మంథని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్ బాబు కుట్రలను ఈ ప్రాంత ప్రజానికం తిప్పి కొట్టాలని అన్నారు. ప్రజా బాంధవుడు పుట్ట మధన్నని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీపతి బాపు, సీనియర్ నాయకులు అన్కారి ప్రకాష్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమనూరు జక్కయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, తారాచందు, ఎడపల్లి సర్పంచ్, చిన్న మల్లయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్ మండల నాయకులు తలారి గట్టయ్య, మెరుగు లక్ష్మణ్, టీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

విజయశాంతి విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని ఎమ్మెల్యేగా తెలంగాణ కాంగ్రెస్ మేనిపిస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యేగా అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంగళవారం మంథనిలో ఏర్పాటు చేసిన విజయశాంతి విజయభేరి భారీ బహిరంగా సభకు మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్యవొన్న తిరుపతిరావు, సంగ్గెం రమేష్, మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, ప్రధాన కార్యదర్శి వేల్పుల రవి,నాయకులు చెంద్రయ్య, ప్రభాకర్, బొబ్బిలి రాజుగౌడ్, డిజె శ్రీనివాస్, రాజా సమ్మయ్యతోపాటు వెయ్యిమంది తరలివెళ్లారు.



బీఆర్ఎస్ తోనే గొత్తికోయల అభివృద్ధి

- జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే గొత్తి కోయల జీవితాలు బాగుపడ్డాయని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు తెలిపారు. మంగళవారం కన్నాయిగూడెం మండలం బీఆర్ఎస్ ఇంచార్జ్ తాహర్ పాషా ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహారావు కన్నాయిగూడెం మంగపేట మండలంలోని ఆయా గొత్తికోయ గూడాల్లో తిరిగి వారి బాగోగులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ బతుకుతెరువు కోసం వలస వచ్చి అడవుల్లో తలదాచుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ వారిని అక్కున చేర్చుకుని రేషన్ కార్డులతో పాటు స్థానిక ప్రజలతో సమానంగా హక్కులు కల్పించారన్నారు. వారిపై ఫారెస్ట్ దాడులు జరగకుండా పోడు భూములకు కూడా పట్టాలు ఇచ్చేందుకు సీఎం కేసీఆర్ సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు గొత్తి కోయలు పార్టీ చేస్తున్న అభివృద్ధికి సంతోషపడి పార్టీ కండువాలు కప్పుకొని పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తామంటూ మద్దతు తెలపడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వెంట పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ -కాటారం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను అందజేస్తున్నామని కాటారం పీఏసీఎస్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎడ్ల సతీష్ అన్నారు. మంగళవారం నాడు మండలంలోని గంగారం విలాసాగర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొని రావాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేపడుతున్నట్లు ప్రకటించారు ఈ కార్యక్రమంలో రైతులు మల్లయ్య, రాజు, బాపు, లచ్చయ్య, తిరుపతి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదు

- ఇందిరమ్మ రాజ్యం రావాలి
- పేదవాడు బాగుపడాలి
- ఇది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం
- మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేని,కాంగ్రెస్ ఇచ్చినమాట అమలు చేస్తోందని, ఇందిరమ్మ రాజ్యంతోనే పేదోడు బాగుపడ తాడాని, బీఆర్ఎస్ అసత్యపు మాటలు నమ్మొద్దని,వ్యవసాయాని 24 గంటలు కరెంట్, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తోందని తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో ఛైర్మన్, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని శాత్రజ్ పల్లి తోపాటు పలు గ్రామాల్లో సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలపై కార్నర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని రాష్ట్ర ఆడపడుచులు పడుతున్న బాధలను చూసి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి చేరవేస్తామని తెలిపారు.కాంగ్రెస్ అధికారం లోకి రాగానే అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు,మహాలక్ష్మి పథకం మహిళలకు ప్రతి నెల రూ.2,500, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసాగా రూ.2 లక్షల రుణమాఫీ ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15,000 వ్యవసాయ కూలీలకు రూ.12,000,వరి పంటకు రూ.500 బోనస్, గృహ జ్యోతి క్రింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలం,యువ వికాసం క్రింద విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు,



ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ వద్దులకు వితంతులకు రూ.4000 నెలవారీ పింఛన్, రూ.10 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతినెల రూ.4వేల నిరుద్యోగ భృతి కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఈ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.చిన్న కాళేశ్వరన్ని చిన్న చూపు చూస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన చిన్న కాళేశ్వరం పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు పూర్తి

మహిళా పోలింగ్ కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పూర్తి అయ్యాయి. మహిళల కోసం నూతనంగా మహిళ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు మండలంలో 36 పోలింగ్ కేంద్రాలు ఉండగా 31, 909 ఓట్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా నూతనంగా మహిళ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఉదయం ఏడు గంటల నుండి నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో 8 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎమ్మార్వై దేవేందర్. పంచాయతీ కార్యదర్శి విజేందర్. తెలిపారు. రెవెన్యూ సిబ్బంది గుడాల తిరుపతి. హరీష్. జూనియర్ అసిస్టెంట్ సుధాకర్. సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు తరలి వెళ్లిన ప్రజలు

నవతెలంగాణ-మహదేవపూర్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన విజయభేరి బహిరంగ సభకు మహదేవపూర్ మండలంలో నుండి ప్రతి గ్రామం నుండి భారీ ఎత్తున జనం తరలి వెళ్లారని మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, యూత్ అధ్యక్షులు అశోక్, మహిళా అధ్యక్షురాలు సత్యమ్మ ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుండి భారీ ఎత్తున ప్రజలు తరలి వెళ్లినట్టు వారు తెలిపారు.



చివరి రోజు బడే నాగజ్యోతి ప్రచార జోరు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో ఎన్టీఆర్ కాలనీలో ఎన్నికల ఇన్చార్జి సాంబారి సమ్మా రావు ఆధ్వర్యంలో చివరి రోజు మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి జోరు చూపించారు. ఈ సందర్భంగా జ్యోతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక సంక్షేమ రంగాలలో దేశంలోనే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు,అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. పార్టీ మేనిఫెస్టో పేదలకు అనుకూలంగా ఉన్నదన్నారు. ప్రస్తుతం ఉన్న పథకాలను కొనసాగిస్తూ కొత్త ప్రభుత్వంలో మరిన్ని పథకాలను అమలు చేస్తామన్నారు. ఇందుకు సమర్థమైన, పరిపాలన దక్షుడైన కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రి ఉండాలన్నారు.ములుగు జిల్లాలో మీ బిడ్డను నాగజ్యోతిను ఆశీర్వదించాలని కోరారు. మండల అధ్యక్షుడు సురపనేని సాయికుమార్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి జెడ్పిటిసి హరిబాబు సర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో అశాంతి సృష్టిస్తున్నారు

- కాటారం ఎన్నికల ప్రచారంలో పుట్ట మధు

నవతెలంగాణ - కాటారం

మాజీ నక్సలైట్, కలప స్మగ్లర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని పల్లెల్లో అశాంతి సృష్టిస్తున్నారని బి ఆర్ ఎస్ మంథని నియోజకవర్గం అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం కాటారం మండల కేంద్రమైన గారెపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పుట్ట మధు ప్రసంగించారు. మంథని నియోజకవర్గంలోని మానేరు ఇవతలి మండలాలలో అభివృద్ధి తన హయాంలోనే ఎక్కువగా జరిగిందని, రానున్న శాసనసభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని పుట్ట మధు కోరారు. రోడ్లు, మంచినీటి సదుపాయం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అందరికీ అందే విధంగా కృషి చేసిన విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్థానికంగా ఉండకుండా హైదరాబాదులో మకాం వేసుకొని ఈ ఎన్నికల్లో కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలోకి మాజీ నక్సలైట్లను, కలప స్మగ్లర్లను చేర్చుకొని పచ్చని పల్లెల్లో అశాంతిని నెలకొల్పుతున్నాడనే విషయాన్ని ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందని పుట్ట మధు అన్నారు. తన ఎమ్మెల్యే హయాంతోపాటు తాను పెద్దపల్లి జిల్లా జడ్పీ ఛైర్మన్ గా ఉన్నప్పటికీ సహోదరి భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ సహకారంతో మంథని నియోజకవర్గంలోని మానేరు ఇవతలి మండలాలను అభివృద్ధి చేశామని అన్నారు.



ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలని, కెసిఆర్ పరిపాలనను ఆమోదించాలని అభ్యర్థించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను సైతం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోగానే పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. కాటారం కేంద్రంగా బస్ డిపోను ఏర్పాటు చేస్తామని, బస్టాండ్లను నిర్మిస్తామని, ఫైర్ స్టేషన్లను నెలకొల్పుతామని ఇంకా ఎన్నో కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని అన్నారు. అంతకంటే ముందు భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని ప్రసంగించారు. మంథని రహదారి నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టారు. కార్నర్ మీటింగ్‌లో పుట్ట మధు ప్రసంగిస్తున్న సమయంలో కార్యకర్తలు జోరుగా నినాదాలు చేశారు. కాటారం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎంపీటీసీ చోట తోట జనార్దన్, బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్, కక్రు నాగయ్య ఎంపిటిసి బండం రాజమణి, బాసాని రవి, రత్న సౌజన్య రెడ్డి, భూపెల్లి రాజు, లక్ష్మీ చౌదరి, రామిళ్ళ కిరణ్, ఐత శకుంతల, రజిత, లక్ష్మి పంతకాని సదవలి పాల్గొన్నారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- జిల్లా వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- ఫ్రీ,ఫేర్, ట్రాన్స్పరెంట్ పోలింగ్ లక్ష్యం
- ప్రజలు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కు వినియోగించు కోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ :భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా కోరారు. సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా మాట్లాడుతూ.. 30న జరగబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికల కోసం భూపాలపల్లి నియోజక వర్గవ్యాప్తంగా 8మండలాల్లో 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో 93 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను,17 మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. మొత్తం భూపాలపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా 273633 ఓటర్లు ఉండగా అందులో మహిళా ఓటర్లు 137743మంది పురుష ఓటర్లు 135884మంది థర్డ్ జెండర్ ఓటర్లు 6గురు సర్వీస్ ఓటర్లు 170మంది ఎన్ఆర్ఐ ఓటర్లు 8 మంది ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 205 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ 105 పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుందన్నారు. వృద్ధులు ,వికలాంగులకు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్లను, ఆటోను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే ఓటు ఫర్ హోమ్ ద్వారా ఫాం 12 డి అప్లై చేసుకొని 137 మంది నడవలేని వారు ఇంటి వద్ద నుండి ఓటు వేయడానికి దరఖాస్తు చేసుకోగా అందులో125మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఒక్కొక్క పోలింగ్



కేంద్రాలలో 200 నుండి 14వందల మంది వరకు ఓటర్లు ఉన్నారన్నారని 30న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. నియోజకవర్గంలో ఇంకా ఎవరైనా ఓటర్లకు సమస్యలు ఉంటే 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చన్నారు. 30వరకు అప్లై చేసుకున్న 3500 మంది ఓటరు కార్డులు అందించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ పంపిణీ చేయగా ఈ రోజు వరకు 2095 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. 170 మంది డిఫెన్స్ ఉద్యోగులకు ఓటు హక్కును కల్పించాం అన్నారు. 2018లో భూపాలపల్లి నియోజక వర్గంలో 82 శాతం పోలింగ్ నమోదైందని, ఇప్పుడు అది ఎక్కువ కాబోతుందన్నారు. ఈసారి 24 మంది అభ్యర్థులు పోటీలో ఉండడం వల్ల పోలింగ్ కేంద్రాలలో రెండు బీయులు ఏర్పాటు చేశాం అన్నారు. ఓటర్లు ఓటరు స్లిప్ తో పాటు ఓటరుకార్డు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డు ద్వారా ఓటు వేయవచ్చునని అన్నారు. నియోజక వర్గం వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. నియోజవర్గంలోని ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు గురి చేసిన ,ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన సి విజిల్ మొబైల్ యాప్ ద్వారా పిర్యాదు చేయవచ్చని తెలిపారు.ప్రజలు 50వేల కంటే ఎక్కువ డబ్బు తమ వద్ద ఉంటే వాటికి సంబందించిన ఆధారాలు ఉంచుకోవాలన్నారు. ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది 3 రకాలుగా ఉంటారని, 317 పోలింగ్ స్టేషన్ లలో 1520 మంది సిబ్బంది పాల్గొంటారని అన్నారు. వారితో పాటు 1200 మంది పోలీస్ సిబ్బంది 1000మంది ఇతర సిబ్బంది, మొత్తం 4000 మంది సిబ్బంది ఎన్నికల విధులలో పాల్గొంటారని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి 32 లక్షలు డబ్బు సీజ్ చేయటం జరిగిందని తెలిపారు.

c
m
y
k

నవతెలంగాణ

జయశంకర్

ములుగు - భూపాలపల్లి

బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ విజయభేరి సభకు తరలి వెళ్లిన ప్రజలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోమంగళవారం జరిగిన విజయభేరి బహిరంగ సభకు మహదేవ్‌పూర్ మండలంం నుండి అన్ని గ్రామాల్లో భారీ ఎత్తున జనం తరలి వెళ్లారని మండల అధ్యక్షులు ఎండీ.అక్బర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, యూత్ అధ్యక్షులు అశోక్, మహిళా అధ్యక్షురాలు సత్యమ్మ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రజలు తరలి వెళ్లినట్లు వారు తెలిపారు.

మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్లను గెలిపించాలి



నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల రవి ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని వళ్లెంకుంట గ్రామంలో సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరుగ్యారెంటీ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, చేతి గుర్తుకు ఓటు వేసి తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి లభిస్తుందన్నారు. మంథనిని యోజకవర్గంలో విద్య వైద్యంపై శ్రీధర్‌బాబు పెద్దపీట వేశారన్నారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మ రమేష్‌రెడ్డి, మామిడి కొండయ్య, డిజె శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట గెలవాలని నైనగుళ్లలో పూజలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అత్యధిక మెజార్టీతో గెలువాలని కొయ్యుర్ అటవీప్రాంతంలో ఉన్న పురాతన ఆలయాలైన నైన గుళ్లలోని రామలింగేశ్వర ఆలయాల్లో కొయ్యుర్ సర్పంచ్ సిద్ధి లింగమూర్తితోపాటు బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం రావాలని, మంథని ఎమ్మెల్యేగా పుట్ట మదుకర్ గెలువాలని కోరారు. రాష్ట్రంలో కేసీఆర్, మంథనిలో పుట్ట గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం పేద ప్రజలకు అందుతాయన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గులాబీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో కేసీఆర్, మంథని నియోజకవర్గంలో పుట్ట మధుకర్ చేసిన, చేస్తున్న అభివృద్ధి పనులకు, సంక్షేమ పథకాలకు ఆకర్షతులై బిఆర్ఎస్ లో చేరినట్లుగా తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ములుగు అభివృద్ధి వైపు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ములుగు



జిల్లాలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు పరుగులు తీస్తున్నాయని, బిఆర్ఎస్ పార్టీ గెలిపిస్తే నియోజకవర్గం అభివద్ధి, సంక్షేమలో మరింత ముందు సాగుతుందని, ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటూ ప్రతిపక్ష ఎమ్మెల్యేను మార్చేందుకు సంసిద్ధులయ్యారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మారుమూల గ్రామాలకూ ఫలాలు అందుతున్న భవిష్యత్ తరాల ప్రగతి లక్ష్యంగా రూపొందించిన ఎజెండాతో ప్రజల ముందుకు వెళ్లాను. నన్ను తమ ఇంటి ఆడబిడ్డలా అక్కున చేర్చుకుంటున్నారు.. గెలిచిరా బిడ్డా.. అని ఆశీర్వదిస్తున్నారని అన్నారు. నాగజ్యోతి మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ కోసం ఉద్యమబాట పట్టి ప్రాణాలర్పించిన నా తండ్రి బడే నాగేశ్వర్‌రావు అలియాస్ ప్రభాకరన్నకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఒకేరకమైన భావసారూప్యత ఉన్నది. చిన్నప్పటి నుంచి వీరి గురించి తెలుసుకుంటూనే పెరిగాను. వారే నాకు ఆదర్శం. సీఎం కేసీఆర్ బీద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను అమలు చేస్తున్నారు. జీవన ప్రమాణాలను పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆకలి తీర్చుతూ అభివద్ధికి బాటలు వేస్తున్నారు. ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా తీవ్రంగా ఉన్న పోడుభూముల సమస్య తీరుతోంది.అర్హులందరికీ పట్టాలు ఇచ్చి రైతుబంధు, రైతుబీమా పథకాలను వర్తింపజేయడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న హక్కులు దక్కడంతో గిరిజన రైతులు సంతోషంగా ఉన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైతే గిరిజనేత రులకూ పట్టాలు వస్తాయి. బీసీ, దళిత బంధు, రైతుబంధు, డబుల్ బెడ్రూం ఇళ్లు నిరంతర ప్రక్రియ. అర్హులైన ప్రతీ ఒక్కరికి వీటి ఫలాలను అందించడమే నా కర్తవ్యం అన్నారు. పర్యాటకంగా ములుగును మరింత వృద్ధి చేస్తాను. ఇప్పటికే ఐటీడీఏ పరిధిలో తాడ్వాయి, మం గపేటలో మహిళల చేత రెండు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కొనసాగుతున్నాయి. వీటిని విస్తరిం చేలా కషిచేస్తాను. ములుగులో ఐటీ కంపెనీని స్థాపింపజేసి యువతకు ఉద్యోగాలిప్పిస్తాను. వృతి నైపుణ్య శిక్షణ ఇప్పించి ఉన్నతంగా ఎదిగేలా చేయూతనిస్తాను. ఐటీడీఏను మరింత బలోపేతం చేసి గిరిజనులకు బాసటగా నిలుస్తాను.గోదావరి ముంపు గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి అన్ని సదుపాయాలతో మోడల్ కాలనీలు నిర్మింపజేస్తాను. గోదావరి పొడవునా కరకట్టతోపాటు జంపన్నవాగు ముంపు ప్రదేశాలలో రక్షణ గోడను నిర్మిస్తాను. నర్సింహసాగర్, లక్నవరం, ఇంచెంచెర్వుపల్లి వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడమే కాకుండా గంగారం, కొత్తగూడ మండలాలకు రామప్ప- పాకాల లిఫ్టు ద్వారా సాగునీటిని తరలించి వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరింపజేస్తాను. దీనికి సంబంధించిన డీపీఆర్ సిద్ధమైంది. ఇప్పటికే వందలాది మందికి గిరివికాస్ పథకం ద్వారా బోర్లు వేయించి త్రీఫేజ్ కరెంటు సదుపాయం కల్పించడం జరిగింది. చేసిన అభివద్ధేమీ లేదు కాబట్టి విపక్ష అభ్యర్థులు విమర్శలకే పరిమితమవుతున్నారు. అం దుకే వారిని ప్రజలు ఛీత్కరించుకుంటున్నారు. వారి మాటలను నమ్మడం లేదు. రూ.100కోట్లతో ములుగు పట్టణ అభివద్ధి ప్రణాలిక సిద్ధం చేశాను. బస్ డిపో, వత్తి విద్యా కళాశాలల ఏర్పాటుకు బీఆర్ఎస్ పార్టీ సానుకూలంగా ఉంది. ఎమ్మెల్యేగా గెలిస్తే వాటిని సాధించి ప్రజల రుణం తీర్చుకుంటాను.

ఆలోచించి ఓటు వేయాలి: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి

నవతెలంగాణ-మల్హర్ రావు



మండల ప్రజలు ఆలోచించి, అభివృద్ధి చేసిన నాయకునికి ఓటు వేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంబం రాఘవరెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని ఎడ పల్లి గ్రామంలో కేసీఆర్ మేనిఫెస్టో పై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలో అనేక తార్, సిసి రోడ్లు, బ్రిడ్జిలు, అభివృద్ధి పనులు చేసిన మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రైతులకు 24గంటల నిరంతర విద్యుత్, అందుబాటులో ఎరువులు, రైతు వేదికల నిర్మాణం, ధరణి లాంటి సంస్కరణలు తెచ్చి, రైతు బంధు, రైతు భీమా సక్రమంగా కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పుట్ట కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

30న పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్

నవతెలంగాణ - ములుగు



నవంబర్ 30న ములుగు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్ అన్నారు. మంగళవారం ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారి అంకిత్ పత్రికా సమావేశం నిర్వహించారు.ములుగు రిటర్నింగ్ అధికారి రిటర్నింగ్ మాట్లాడుతూ, నవంబర్ 28న సాయంత్రం 4 గంటలకు ఎన్నికల ప్రచార గడువు ముగిస్తుందని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ములుగు నియోజక వర్గంలో పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి అనగా నవంబర్ 28 సాయంత్రం 4 గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ పాటించాలని తెలిపారు. స్థానికేతరులు నియోజకవర్గం విడిచి వెళ్లి పోవాలని, హెూటళ్లలో, ఫంక్షన్ హాల్ లో ఉండి ఓటర్లను ప్రభావితం చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సైలెన్స్ పీరియడ్ 48 గంటల వరకు మద్యం షాపులు మూసి వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సైలెన్స్ పిరియడ్ లో ఎలాంటి సర్వేలు, ఒపీనియన్ పోల్స్, నాయకుల ఇంటర్వ్యూ, ఎన్నికల చర్చలు, ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలులేదని, నవంబర్ 29, 30న పత్రికలలో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనల జారీ కోసం ముందస్తుగా జిల్లా కేంద్రంలోని ఎం.సి.ఎం.సి. అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. నవంబర్ 29న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అప్పగించి పోలింగ్ కేంద్రాలకు తరలిస్తామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని, అవసరమైన మేర సెక్టార్ అధికారులను నియమించామని అన్నారు. నవంబర్ 30న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, పోలింగ్ అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ లను తరలిస్తారని, నవంబర్ 30న రాత్రి సమయంలో పోలీస్ ఎస్కార్ట్ తో కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ కు ఈవీఎం యంత్రాలు, వివి ప్యాట్లను తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన మేర భద్రత ఏర్పాట్లు చేశామని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా క్షేత్రస్థాయిలో ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు, స్టాటిక్ సర్వెలెన్స్ బందాలు, వీడియో సర్వేలెన్సు బందాలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నాయని అన్నారు. ములుగు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన వసతులు కల్పించడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ర్యాంపులు ఏర్పాటు చేశామని, త్రాగునీటి సౌకర్యం , ఓటరు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 146 మంది వద్దులు, దివ్యాంగుల ఓట్లు ఇంటి నుంచి సేకరించామని అన్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 209 లోకేషన్లలో 303 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 98 క్రిటికల్, 83 లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రిమిజమ్ పోలింగ్ కేంద్రాలు గుర్తించామని అక్కడ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలు లేవని అన్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సజావుగా పోలింగ్ నిర్వహించేందుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సహకారం అందించాలని ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలకు మోసపోకండి : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర

నవతెలంగాణ-టేకుమట్ల



బిజెపి, కాంగ్రెస్ చెప్పే మాయమాటలు నమ్మి మోసపోకూడదని బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటుగా రామకిష్టా పూర్ టి గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణారెడ్డి కి రామకిష్టాపూర్ టి గ్రామం నుండి మండల కేంద్రం వరకు కోలాట బృందాలు , మహిళలు, బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. గతంలో రైతులు పంట పొలాలకు నీరు పెట్టడానికి కావలికి వెళ్లి కరెంటు కొరకు ఎదురుచూస్తూ ఉండేవారన్నారు. ఎరువుల కొరకు రైతులు లైన్లలో ఉండాల్సిన దుస్థితి ఉండేదని, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతంగాం అభివృద్ధి ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. భారీ వర్షాలతో కూలిపోయిన బ్రిడ్జిని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుద్ధరణ చేయిస్తానన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తూ అందుబాటులోకి ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని గుర్తు చేశారు. పనిచేసిన ప్రభుత్వానికి పట్టం కట్టాలని గ్రామాల ప్రజలు రచ్చబండల వద్ద చర్చ పెట్టుకోవాలని ఏ పార్టీకి ఓటు వేస్తే అభివద్ధి జరుగుతుంది, ఏ పార్టీని గెలిపిస్తే సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలు ఆలోచన చేయాల్సిన సమయం వచ్చింది అన్నారు. సమయం లేదని 2 రోజులు మాత్రమే ఉందని ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. ఏళ్ల తరబడి గ్రామాల్లో తగాదాల్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే ధరణి ని తీసుకురావడం జరిగిందన్నారు. ఆశ కోసం వచ్చే నాయకులను తిరస్కరించి ఆశయం కోసం పనిచేసే వారిని ఎన్నుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి పథకంతో పేదింటి ఆడపిల్లకు మేనమామ అయ్యాడన్నారు. రైతుబంధుతో రైతు బాంధవుడు అయ్యాడని, రైతు చనిపోతే రైతు కుటుంబానికి అండగా ఉంటూ రైతు బీమా అందిస్తూ రైతు కుటుంబానికి భరోసా కల్పించారన్నారు. దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలలో భరోసా కల్పించారన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ ఐలయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, వైస్ ఎంపీపీ ఐలయ్య, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి



డిగ్రీ కళాశాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాట్ల పరిశీలనలో కలెక్టర్

నవతెలంగాణ- ములుగు

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం డిగ్రీ కళాశాల లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం లో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ను పరిశీలించి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, పోలింగ్ సిబ్బంది కోసం త్రాగునీరు, టాయిలెట్లు, పార్కింగ్, ఫస్ట్ ఎయిడ్ తో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బంది కి మంచి భోజన వసతులు కల్పించాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఈవిఎం యంత్రాలు, పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సరి చూసి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రిజర్వ్ పోలింగ్ సామాగ్రి, ఈవిఎం యంత్రాల సెక్టార్ అధికారుల వద్ద ఉంటాయని, పోలింగ్ సమయంలో సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈ.వి.ఎం యంత్రాలతో భర్తి చేయాలని అన్నారు. పోలింగ్ నాడు సెక్టార్ అధికారులు ప్రైవేట్ వాహనాల్లో ఈ.వి.ఎం యంత్రాల, పోలింగ్ సామాగ్రి తరలించడానికి వీలు లేదని, ప్రభుత్వ వాహనాల్లో పోలీస్ భద్రత మధ్య సెక్టార్ అధికారులు పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం నుండి మాక్ పోలింగ్ నివేదిక, పోలింగ్ ప్రారంభం నివేదిక, ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం వివరాలను సకాలంలో అందజేసేలా సెక్టార్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ ప్రారంభం కంటే ముందు తప్పనిసరిగా కంట్రోల్ యూనిట్ వద్ద మాక్ పోల్ వివరాలు క్లియర్ చేయాలని, వి.వి.ప్యాట్ స్లిప్పులను బ్లాక్ కవర్ లో సీజ్ చేయాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్ల వివరాలను 17ఏ రీజిష్టర్ర్ లో నమోదు చేయాలన్నారు. పోలింగ్ అనంతరం పోలైన ఈవీఎం యంత్రాలు, ఇతర పోలింగ్ సామాగ్రి, నివేదికలను రిసెప్షన్ కేంద్రంలో అందజేయాలని, రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ కేంద్రాల వారిగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ఇక్కడ అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి అంకిత్, అదనపు కలెక్టర్ డి . వేణు గోపాల్, ఆర్ డి ఓ కే. సత్య పాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమీషన్ కల్పించిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళ్లు ఆధార్ కార్డు, ఎంజిఎన్ఆర్ఇజిఎ. జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్పిఆర్. కింద ఆర్జిఐ. జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పిఎస్యు.లు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యుడిఐడి.) లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు.అర్హులైన ఓటర్ లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు నవంబర్ 30న సమయం కేటాయించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఆ ప్రకటనలో తెలిపారు.



బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలను నిలువరిద్దాం

ప్రజా సంఘాల రాష్ట్ర నాయకురాలు బి రమాదేవి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన సాగిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ, తోపాటు ఎంఐఎంలను నిలువరిద్దామని ప్రజా సంఘాల రాష్ట్ర నాయకురాలు బి.రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశవ్యాప్తంగా కార్పొరేట్ అనుకూల విధానాలతో ఫాసిస్టు స్వభావంతో మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి పార్టీ విస్తరణను ప్రజా సంఘాలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారం చలాయిస్తున్న బిజెపి కరోనా కాలంలో ప్రజల పట్ల అమానవీయంగా వ్యవహరించిందన్నారు. ధరల పెరుగుదల నిరుద్యోగం ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటైజ్ చేయడం ఆదాని, అంబానిల వంటి కార్పొరేట్ శక్తులకు అంటగట్టిందని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుస్మతి అమలు చేయాలని దేశంలోని ప్రజల మధ్య విద్వేషాలను పెంచే ఆర్ఎస్ఎస్, బిజెపి వాటి అనుబంధ సంస్థలు గోరక్ష, లవ్‌జిహాద్, మతమార్పిడీలు అడ్డుకునే పేరుతో ముస్లింలపైన, దళితులు, మైనారిటీలు, మహిళలపైన దాడులు కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రజా సంఘాల నాయకుడు అక్కల బాపు మాట్లాడుతూ ప్రజల ఆస్తులను అమ్ముకుంటూ ప్రజల మధ్య విద్వేషాలు పెంచి పోషిస్తున్న విద్వేషాల వలలో ప్రజలు చిక్కుకోకుండా ఆలోచించాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజల మనసెరిగి ప్రజా సమస్యలను తీర్చకుంటే వారిని కూడా ప్రశ్నించాలని, నిలదీయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పీక కిరణ్ ప్రజాసంఘాల బాధ్యుడు మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, కౌలు రైతులతో సహా దున్నేవాడికే భూమి ఇవ్వాలని అన్నారు. ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హామీలను, హక్కులను కాలరాస్తూ, ప్రశ్నించిన గొంతుకలను అనగ తొక్కుతూ అక్రమ నిర్బంధాలతో యూఏపిఏ కేసులు బనాయిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఫాసిస్టు విధానాలను వ్యతిరేకించాలని కోరారు. ప్రజా సంఘాలుగా పేరు చెప్పుకొని అధికార పక్షం కొమ్ముకాస్తున్న వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆలోచించి ప్రజాస్వామ్యానికి కీలకమైన ఓటు అనే ఆయుధంతో సరైన పాలకులను ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఉపయోగించుకోవాలని పిలుపునిస్తున్నామని చెప్పారు. అనంతరం యుగంధర్ సంయుక్త కిసాన్ మూర్చ నాయకుడు మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో ఓట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. స్వశక్తితో ఆత్మగౌరవంతో బ్రతికేలా విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు కోటి, సాగర్, కుమార్, రాజేందర్, చంద్ర మొగిలి (రైతాంగ సమితి) శ్రీకాంత్, రాజు, నాగరాజు, దేవరాజ్, పవన్, నాగరాజు, చిరంజీవి తనికర (నిరుద్యోగ విద్యార్థి జాక్) తదితరులు పాల్గొన్నారు.

ఇక హస్తం గెలుపు తథ్యం.. పేదల బతుకుల్లో వెలుగులు..

రోడ్ షోలో దుద్దిళ్ల శ్రీను బాబు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



హస్తం గెలుపు తథ్యమని పేదల బతుకుల్లో వెలుగులు నింపుతాయని, దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. మంగళవారం రోడ్‌షోలో పాల్గొన్న ఆయన మాట్లాడారు.. మంథని గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. మనం ఏ హక్కులకైతే పోరాడి తెచ్చుకున్నా మో తెలంగాణ వస్తే నీళ్లు, నియమకాలు.అవి జరగడం లేదన్నారు. ఇంటి ఒక్క ఉద్యోగం ఇస్తా అన్నారు ఇచ్చారా? దళితులకుమూడు ఎకరాల భూమి ఇచ్చారా? రైతులకు రుణమాఫీ చేసారా? ప్రజల సంపదను 10 సంవత్సరాలుగా తిన్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, ఐదు సంవత్సరాలుగా రుణమాఫీ అమలు చేయని రైతు వ్యతిరేకి కేసీఆర్ బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఒక్కరికైనా పింఛన్ ఇచ్చారా? ఇండ్లు ఇచ్చారా? రేషన్ కార్డు ఇచ్చారా? కొలువులు ఇచ్చారా? చెప్పుకోవడానికి ఒక్క అభివృద్ధి కార్యక్రమం అయినా చేశారా, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏడాదికి రూ.15వేలు రైతుబంధు ఇస్తామన్నారు. తెలంగాణలో జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజలు గెలవాలి. డిసెంబర్ 3న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందన్నారు. అనంతరం బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు కాంగ్రెస్ చేరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు గెలుపుకై ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని లక్ష్మీదేవి ఆలయంలో, హనుమాన్ దేవాలయం లో మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు అన్న భారీ మెజారిటీతో గెలవాలని బీఆర్ఎస్ పార్టీ మహదేవ్‌పూర్ మండల మహిళా మాజీ అధ్యక్షురాలు అన్నమనేని అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని నామలపాడు ఏకలవ్య పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు. ఖమ్మం జిల్లాలోని షాదీ ఖానాలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని తమ సత్తాను ప్రదర్శించి 5 బంగారు పథకాలు, 9 వెండి పథకాలు, 5 కాంస్య పథకాలు సాధించి పాఠశాల ప్రభావాన్ని నిలబెటారు. ఈ కరాటే పోటీలలో విద్యార్థిని, విద్యార్థులు శృతి, నిఖిత, యశస్విని, జీయర్ స్వామి, ప్రేమ్ కుమార్, లాస్య, ఉమేష్ చంద్ర, లక్ష్మణ్, హేమంత్ కుమార్, లోకేష్ విద్యార్థిని విద్యార్థులు పథకాలను సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, వైస్ ప్రిన్సిపాల్ గీత, పీఈటీ విజయనిర్మల, అధ్యాపక బృందం ప్రశంసించారు.



ఎన్నికలకు సర్వం సిద్ధం : ఆర్వో రోహిత్ సింగ్

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణలో జరుగుచున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 30న జరిగే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ తెలిపారు. మంగళవారం రోహిత్ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో 2,51,490 మంది ఓటర్లు ఉన్నారని, 294 బూత్‌లు ఉన్నాయని తెలిపారు. పోలింగ్ నిర్వహణకు 352 పోలింగ్ టీమ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. 1408 మంది సిబ్బందిని నియమించామని, 352 మంది పిఓలు, 352 మంది ఏపీఓలు, 704 మంది ఓపిఓలను కేటాయించామన్నారు. 36 రూటు సెక్టార్లను నియమించామని, 36 సెక్టార్లకు 36 మంది అధికారులను నియమించడంతోపాటు ఏడుగురుని రిజర్వులు పెట్టామని తెలిపారు.నియోజకవర్గంలో 61 గ్రామాలను సమస్య ఆత్మక గ్రామాలుగా గుర్తించామని అన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలో 2,51,490 ఓటర్లలో పురుషులు 1,25,308, మహిళలు 1,26,172, ఇతరులు పదిమంది ఉన్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండలంలో 60 బూత్‌లలో 51,039 ఓటర్లు ఉన్నారని, పురుషులు 25,519, మహిళలు 25,520 మంది ఓటర్లు, దేవరుప్పుల మండలంలో 41 బూత్‌లలో 36,051 ఓటర్లలో పురుషులు 18,140, మహిళలు 17,911 మంది ఓటర్లు, కొడకండ్ల మండలంలో 36 బూత్‌లలో 28,050 ఓటర్లలో పురుషులు 140,11, మహిళలు 14,037, ఇతరులు ఇద్దరు,పెద్దవంగర మండలంలో 31 బూత్‌లలో 24990 ఓటర్లలోపురుషులు 12,429, మహిళలు 12,561 మంది ఓటర్లు, రాయపర్తి మండలంలో 52 బూత్‌లలో 45,075 ఓటర్లలో పురుషులు 22,426, మహిళలు 22,649 మంది ఓటర్లు, తొర్రూరు మండలంలో 74 బూత్‌లలో 66,285 ఓటర్లలో పురుషులు 32,783, మహిళలు 33,494, ఇతరులు 8 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ సూచించారు.

ముగిసిన ప్రచార పర్వం

- పాలకుర్తిలో నువ్వా..? నేనా అన్న రీతిలో పోటీ..?

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ విధించిన ప్రచార గడువు మంగళవారం సాయంత్రం ముగిసింది. పాలకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీలు తమ ప్రచారాన్ని సాయంత్రం ఐదు గంటల వరకు ముగిసింది. నియోజకవర్గంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీ నువ్వా..? నేనా..? అనే రీతిలో పోటీపడుతున్నాయి. మంగళవారం ప్రచారం ముగియడంతో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బును ఎర చూపుతూ కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు ఒకరు ఎంత ఇస్తే దానికి రెండింతలు ఇవ్వడానికి పార్టీలు సిద్ధపడ్డాయి. రాష్ట్ర రాజకీయాల్లో పాలకుర్తి హాట్ టాపిక్‌గా నిలుస్తుంది. టీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరుసార్లు ఓటమి ఎరుగని నేతగా గుర్తింపు పొంది ఉండగా, 26 సంవత్సరాల అతి చిన్న యువతి కాంగ్రెస్ నుండి పోటీ చేస్తుడడంతో రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తుంది. ఇదిలా ఉండగా సీనియర్ రాజకీయ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు తన అనుభవాన్ని ఉపయోగించి ఎలాగైనా గెలవాలని ఉద్దేశంతో ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రభుత్వ వైఫల్యాలను నిరుద్యోగ యువతీ, యువకులను మచ్చిక చేసుకుంటూ ఎలాగైనా గెలుస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా గురువారం జరిగే ఎలక్షన్లో నియోజకవర్గ ప్రజలు ఎవరికి ఓటు వేస్తారని చర్చ జరుగుతుంది. ఆదివారం జరిగే కౌంటింగ్ వరకు వేచి చూడాల్సిందే.

సీతక్క గెలుపు కోసం కాంగ్రెస్ నాయకుల పూజలు

నవతెలంగాణ-గంగారం

గంగారం మండలం పెద్దఎల్లపురం గ్రామంలో ములుగు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క భారీ మెజార్టీతో గెలవాలని హనుమాన్ టెంపుల్‌లో పెద్దఎల్లపురం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిరగాని శంబయ్య, గంగారం మండల ప్రధాన కార్యదర్శి రాదరపు కొమురయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలే మా పార్టీకి శ్రీరామరక్ష, పేదలకు సంక్షేమ ఫలాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేదోడి సొంతింటి కల ఆనాడు ఇందిరమ్మ రాజ్యంలో నేడు మళ్లీ ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం జంపయ్య గుండగాని శ్రీధర్ బొమ్మగాని వెంకన్న గిరగాని ప్రవీణ్, నెల్లుట్ల కేశవులు, నూకల కుమార్, వినీపు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్





మండలలోని కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త, మహిళా విద్యాభివృద్ధి మార్గదర్శి, సమాజ మార్పు కోసం పరితపించిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే 133 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పూలే చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన అక్షర జ్యోతి పూలే, మధ్య యుగపు కాలంలోనే మూఢనమ్మకాలకు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతువు పునర్‌వివాహాలను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి విద్య మాత్రమే ఆయుధమని గ్రహించి ముఖ్యంగా స్త్రీ విద్యాభివృద్ధికి తన భార్య సావిత్రిబాయి పూలేని మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది, ఎన్నో సమస్యలను, ఒత్తిడిలను అధిగమించి స్త్రీల కోసం మొట్టమొదటగా పాఠశాలను స్థాపించి కింది వర్గాలకు విద్యా ప్రాప్తిని కల్పించిన మహనీయుడు పూలే అని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. వారి జీవిత చరిత్రలు చదివి విద్యార్థులు స్ఫూర్తి పొంది సమాజానికి సేవలందిస్తూ సమాజ అభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం చీకటి వెంకట్రాం నరసయ్య, తండ సదానందం,జి.రోజారాణి, వి.నాగేందర్, ఎం.యాకాంబరం, ఆర్.బిక్షపతి, సిహెచ్.రత్నమాల, వి.రాజేంద్రచారి, బి.బాల షోరెడ్డి, ఏ. వెంకటేశ్వర్లు, వి.రాము, ఏ.బలరాం, బి.జ్యోతి పాల్గొన్నారు.

సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్‌లో పూలే వర్ధంతి సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనాన్ని ఎండగట్టి సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవ హక్కులకై ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు, పూలే సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతీ ఒక్కరు కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు మారుతినేని, పాపారావు, మండల కార్యదర్శి మోడెం, వెంకటేశ్వర్లు, ఏనుగు సూరారెడ్డి, నీరుటి జలంధర్, సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే, జయరాజ్, సామల నరసయ్య, మాదా రమేష్, కొలిపాక వెంకన్న, కొండేటి కళాధార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలే బుద్ధి చెబుతారు



- టీపీసీసీ మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు పొన్నాల

నవతెలంగాణ-జనగామ

ఎన్నికల సమయంలో ప్రజలకు అబద్ధపు, మోసపు మాటలు చెపుతున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారని టీపీసీసీ మాజీ అధ్యక్షులు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. మంగళవారం జనగామ పట్టణంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పొన్నాల పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో ఎన్నికలు అనగానే దేశంలోని బీజేపీ, కాంగ్రెస్ అగ్ర నేతలు వచ్చి వాలారన్నారు. ప్రజలను మభ్య పెట్టి ఓట్లు దండుకోవడానికి తెలంగాణకు వచ్చారు. తప్ప ప్రజల కోసం ఇంతకు ముందు ఎప్పుడైనా వచ్చారా..? అని ప్రశ్నించారు. దేశంలో తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. దేశంలోని 28 రాష్ట్రాల్లో కంటే తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందని, ఈ విషయాన్ని ఆర్థిక నిపుణులే చెబుతున్నారన్నారు. అర్థిక పరిస్థితి, ఉద్యోగాల గురించి బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతలు తప్పుడుగా మాట్లాడారని తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు యువతను మభ్యపెట్టేందుకు రాజీవ్ క్విజ్ ప్రోగ్రామ్ పెట్టి జూలై 9న చేస్తామని చెప్పి చేయలేదని ఇది సిగ్గు చేటని విమర్శించారు. 40 లక్షల పై చిలుకు సభ్యత్వాలు అన్న రేవంత్ రెడ్డి కార్యకర్తల ఇన్స్యూరెన్స్ ప్రీమియం డబ్బు కూడా చెల్లించలేదన్నారు. కార్యకర్తల కోసం రూ. 26.11 కోట్లు బీఆర్ఎస్ ప్రీమియం చెల్లించిందని చెప్పారు. కార్యకర్తలకే న్యాయం చేయలేని వాడు ప్రజలకేం న్యాయం చేస్తాడని నిలదీశారు. నోటుకు ఓటుకు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అన్నారు. 3 గంటల కరెంట్ వ్యాఖ్యలపైనే నీ జ్ఞానం తెలిసిపోతుందన్నారు.10 హెచ్‌పి కరెంటు మోటార్‌లో రైతులు వాడుతారు అన్నప్పుడు వ్యవసాయం మీద నీకు ఎంత అవగాహన ఉందో అర్థం అవుతుందన్నారు. బీసీలకు న్యాయం చేస్తామని చెప్పి డిపాజిట్ రాని చోట్ల బీసీలకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వడం సిగ్గు చేటన్నారు. రేవంత్ రెడ్డి పోటీ చేస్తున్న కామారెడ్డి చుట్టూ ఉన్న 12 నియోజకవర్గాల్లో ఒక్కరికి కూడా బీసీలకు ఎందుకు టిక్కెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చిందన్నారు. అధికారంలో ఉన్న కర్ణాటకలో ఐదు గంటల కరెంటు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇస్తానంటే ప్రజలు నమ్మరన్నారు. కాంగ్రెస్ గెలుస్తుందని నమ్మకం ఉంటే రైతుబంధు డబ్బులను రైతు ఖాతాలో ఎందుకు వేయకుండా అడ్డుకున్నారన్నారు. కెసిఆర్ హాట్రిక్ సీఎం అయి చరిత్ర సృష్టించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక అవసరం అవసరమని, జనగామలో పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు తథ్యమన్నారు.

బీసీలను మోసం చేసేందుకే బీజేపీ కుట్ర

నవతెలంగాణ-పాలకుర్తి

బీసీలను మోసం చేసేందుకే బీసీ నినాదంతో బిజెపి కుట్ర చేస్తుందని బిజెపి మోసపూరిత మాటలను ప్రజలు నమ్మరాదని ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ పీపుల్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చీకటి భూపాల్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ నినాదంతో బిజెపి అధికారంలోకి రావాలని చూస్తూ బీసీలను మోసం చేస్తుందని, బిజెపి అధికారంలోకి రాదు... బీసీ ముఖ్యమంత్రి కాడు... అని స్పష్టం చేశారు. పాలకుర్తిలో అభివృద్ధి జరగలేదని అగ్రకులాల దోపిడి మాత్రమే జరిగిందని అన్నారు. బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ మూడు ఒకటేనని, బీసీలను మోసం చేసేందుకే ఈ పార్టీలు కుట్ర చేస్తున్నాయని అన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరగలేదని కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని అన్నారు. బీసీ రాజ్యాధికారమే ధ్యేయంగా బ్యాక్ వర్డ్ పీపుల్స్ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో 13 శాతం ఉన్న అగ్రకులాలు దేశాన్ని రాష్ట్రాన్ని పాలిస్తున్నాయని 80 శాతం ఉన్న మిగతా కులాలకు రాజకీయంగా ఉద్యోగ రంగాలలో అవకాశం లేకుండా చేస్తున్నాయని తెలిపారు.

ఉచిత పథకాల పేరుతో బీసీలను దోచుకు తింటున్నారని, దోచుకు తినే పార్టీలను ప్రజలు నమ్మరాదని బీసీలను చైతన్యం చేసేందుకే సునామీ పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కొయ్యాడి అశోక్ గౌడ్, స్రవంతి,పంజాల యాకన్న గౌడ్, ఎల్లగౌడ్, బండారి జంపన్న గౌడ్, లింగాల నర్సయ్య గౌడ్, నక్క శ్రీనివాస్, బైరు రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో అర్‌డీఎఫ్ విద్యార్థి గట్ల మనుశ్రీకి గోల్డ్ మెడల్



నవతెలంగాణ-పర్వతగిరి

వరల్డ్ పునకోసి చోటాఖాన్ ఆధ్వర్యంలో కరాటే పోటీలు గోవాలో 18 నవంబర్ నుండి 23 వరకు ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని కల్లెడ ఆర్డీఎఫ్ వనిత అచ్యుతాపాయ్ విద్యాలయ జూనియర్ కళాశాలలో ఎంపీసీ రెండవ సంవత్సరం చదువుతున్న గట్ల మనుశ్రీ కరాటే కటాస్ విభాగంలో గోల్డ్ మెడల్, స్పారింగ్ విభాగంలో సిల్వర్ మెడల్, గ్రాండ్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఉ.ఎ.జనార్ధన్, వైస్ ప్రిన్సిపల్ రాజు, ఎఓ ఏకాంబరం, శ్రీలత, శ్రీరామమూర్తి, మధుకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, దేవేందర్, అశోక్, అనిల్, నాగరాజు, మౌనిక, కమలేష్, మహేష్, కళాశాల అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.

కొండపర్తిలో అరూరికి మద్దతుగా మార్నేని ప్రచారం



నవతెలంగాణ-ఐనవోలు

వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్‌ని గెలిపించాలని కొండపర్తిలో వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ అరూరిని గెలిపించుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి వైపు నడిపించాలన్నారు. డీసీసీబీ చైర్మన్ వెంట జెడ్పీ వైస్‌చైర్మన్ గజ్జెల శ్రీరాములు, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, నందనం సొసైటీ వైస్‌చైర్మన్ తక్కళపల్లి చందర్‌రావు, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు శంకర్‌రెడ్డి, రాజశేఖర్, మల్లికార్జునస్వామి ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్, కొండపర్తి సర్పంచ్ రాజమణి బెన్షన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ గుర్తింపు కార్డుతో ఓటు వేయవచ్చు

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని పీ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 ర కాల ప్రత్యామ్నాయ ఫోటో గు ర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమీషన్ కల్పించిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధి కారిని అధికారిని పీ ప్రావీణ్య నేడొక ప్రకటనలో తెలిపారు.ఎపిక్ కార్డు లేని వాళ్ల ఆధార్ కార్డు, ఎం జీఎస్‌ఆర్‌ఈజీఏ జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పీ.ఆర్. కింద ఆర్.జీ.ఐ. జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పీఎస్‌యులు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడికార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మె ల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యుడి ఐడి) లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. అర్హులైన ఓటర్ లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు నవంబర్ 30న సమయం కేటాయించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాలని కలెక్టర్, ఒక ప్రకటనలో కోరారు.

కాంగ్రెస్ గెలుపుతో పేదల జీవితాల్లో మార్పు



నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించుకుని మన జీవితాలను మార్చుకుందాం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు.మండలం లోని అన్నారం షరీఫ్, పెద్ద తండా, మొత్యా తండా,దూపతండా,ముంజాల కుంట తండా, దౌలత్ నగర్ గ్రామాల్లో మంగళవారం గడప గడపకు వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పొందుపరిచిన ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరిస్తూ పది సంవత్సరాల బీ ఆర్ ఎస్ పరిపాలన కాలం లో ఏ ఒక్క పేదవాని తలరాత మారలేదని,ఇప్పటికైనా ప్రతీ ఒక్కరూ మనస్సు పెట్టి ఆలోచన చేసి కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు నడుం బిగించి మన జీవితాలను మార్చుకుందాం అని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు,వంద ఓటర్ల ఇంచార్జీ లు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శకాలనీలో మిషన్‌భగీరథ పైపులైన్స్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-మట్టెవాడ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్ రంగశాయిపేట ఆదర్శ కాలనీలో చిన్న వర్షానికి సైతం మోకాళ్ళ వరకు నీరు చేరుతుంది. వర్షం నీరు అలాగే నిల్వ ఉండడంతో కాలనీవాసులకు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. వృద్ధులు, చిన్న పిల్లలు సైతం చాలా ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాప్తి చెంది జ్వరాల బారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. అదేవిధంగా ఈకాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్స్ కూడా రాక కాలనీవాసులకు మంచినీటికి ఇబ్బందిగా తయారైంది. . వెంటనే సంబంధిత అధికారులు, సిబ్బంది స్పందించి వర్షపు నిల్వ నీటిని తొలగించి కాలనీలో మిషన్‌భగీరథ పైపులైన్ వేసి మంచినీటి సౌకర్యాన్ని అందించాల్సిందిగా స్థానికులు బైరి ఈశ్వర్, కాలనీవాసులు కోరుతున్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండకు చెందిన మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ బిజెపికి రాజీ నామా చేయగా అజయ్ అను చరులు బీఆర్ఎస్ గూటికి చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. గన్ను క్రిష్ణ, మూసిన మాధవ్, సుదనపు సారయ్య, రాపాక వీరన్న, గోపగాని శ్రీకాంత్‌గౌడ్, దేవనబోయిన వినోద్‌యాదవ్, విజేందర్‌యాదవ్, లైశెట్టి వినయ్, మహబూబ్‌పాష, సంపత్, చోప్పరీ రాజు, చోప్పరీ భాను, చెన్నకేశవులు, దిలీప్, గణేష్, శివ, రంజిత్, భరత్, మల్లేష్, దుర్గేష్ తదితరులు పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి పెద్ది సుదర్శన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. అలాగే అలంఖానిపేటకు చెందిన సొల్లేటి రవి బిజెపి నుంచి బీఆర్ఎస్‌లో సర్పంచ్ అనంతలక్ష్మీరవి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సోమయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సూరయ్య, ఎంపీపీ రమేష్, జెడ్పిటిసి సరోజనహరికిషన్, సొసైటీ చైర్మన్ మారం రాము, కొమ్ము రమేస్‌యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, అబ్దుల్‌నభీ, చెన్నకేశవరెడ్డి, బిక్షపతి, శ్రీనివాస్, ఉపసర్పంచ్ వీరభద్రయ్య, వార్డు సభ్యులు రమేష్, సుల్తానా, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తాం





నవతెలంగాణ-హన్మకొండ

రానున్న రోజుల్లో గౌడ కులస్తులకు రాజకీయాల్లో సముచిత న్యాయం కల్పిస్తామని బి ఆర్ ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యంహామీ ఇచ్చారు.మంగళవారం హన్మకొండ హంటర్‌రోడ్ లోని గోపా భవన్ గౌడ హాస్టల్ లో బిఆర్ఎస్ వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థులు ఆ రూరి రమేష్ దాస్యం వినయ్‌భాస్కర్‌లకు మద్దతుగా గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశా నికి గోపా అధ్యక్షులు చిర్ర రాజుగౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఆరూరి రమేష్, దాస్యం హాజరయ్యారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వర్ధన్నపేట నియోజకవర్గంలోని గౌడ కులస్తులందరూ టిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సీనియర్ నాయకులు బి ఆర్ ఎస్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ రెండు నియోజకవర్గాల్లో గౌడకులస్తులు ఎక్కువసంఖ్యలో ఉన్నారని వారికి బిఆర్ఎస్ ప్రభుత్వంలో తగిన న్యాయం జరగలేదని ఈసారైనా గౌడ కులస్తులకు రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ పదవి ,ఒకఎమ్మెల్సీ ,నాలుగు కార్పొరేటర్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆరూరి రమేష్ ,దాస్యం వినయ్ భాస్కర్ లు మాట్లాడుతూ గౌడ కులస్తులకు బిఆర్ఎస్ పార్టీకి ఎంతో అనుబంధం ఉందని గౌడ కులస్తులకు కేసీఆర్ ప్రభుత్వం అనేక అభివద్ధి పనులు చేసిందని దాదాపు 25 కోట్ల చెట్ల పన్ను రద్దుచేసి గీతా కార్మికులకు వైన్ షాపుల్లో 15శాతం రిజర్వేషన్లు కల్పించామని హైదరాబాద్ నగరంలో గత ప్రభుత్వాలు మూసి వేయించిన కల్లు దుకాణాలు తిరిగి ప్రారంభించామని తెలిపారు. గత కార్పొరేషన్ లో గౌడ కులస్తులకు తగిన న్యాయం చేయలేదని మళ్లీ అధికారంలోకి వస్తే గౌడభవన్‌కి నిధులు మంజూరు చేస్తామని రాజకీయాల్లో కూడా తగిన గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, జనగాని శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ టి వి.రాజు గౌడ్,శ్రీపతి గౌడ్,సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే గౌడ సంక్షేమం

వర్ధన్నపేట : టిఆర్ఎస్ ప్రభుత్వం లోనే గౌడ కులస్తులకు సంక్షేమ పథకాలు అందాయని ఎన్నికలలో కారు గుర్తుకే ఓటు వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్రా రాజుగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం వర్ధన్నపేటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గౌడ సంఘాల జేఏసీ సమావేశం పూజారి రఘుగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజుగౌడ్ మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఆరూరి రమేష్ కి గౌడ సంఘాల జేఏసీ పూర్తి మద్దత్తు ఇస్తున్నట్లు ప్రకటించారు. వర్ధన్నపేట లో 36 వేల పైన గౌడ కులస్థుల ఓట్లు ఉన్నాయని, వీరంతా ఆరూరి రమేష్ కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలిపునిచ్చారు. గీత కార్మికులకు, గౌడ కులస్థులకు ప్రయోజనం చేకూర్చే అనేక పథకాలు ప్రవేశ పెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి వర్ధన్నపేట నియోజకవర్గంలోని 36 వేల గౌడ కులస్థులు అరూరి రమేష్‌కి ఓటు వేసి బారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో గౌడ సంఘాల జేఏసీ అడ్వైజర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, గౌడ సంఘల జేఏసీ జిల్లా నాయకులు మార్కెట్ చైర్మన్ కమ్మగొని స్వామి రాయుడు గౌడ్, ఎంపీటీసీ గుడిశాల శ్రీనివాస్, కౌన్సిలర్ రాజమణి గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు పులి శ్రీనివాస్ గౌడ్, సట్ల అనిల్, తోటకూరి శ్రీధర్, కవి రాజు, వేణు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

విలీన గ్రామాలలో జరిగిన అభివద్ధిని చూసి వర్ధన్నపేట బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని రైతుబంధు వరంగల్ జిల్లా కన్వీనర్ ఎల్లావుల లలిత యాదవ్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ బాలాజీ నగర్ లో సమన్వయ కమిటీ సభ్యులు పత్రిరాజ పోషాలు, పత్రి సుభాష్, గంధం గోవింద్, పస్తం యాదగిరిల ఆధ్వర్యంలో సుమారు 500 మంది పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పత్రి రాజ పోషాలు, పత్రి సుభాష్, గండం గోవింద్, పస్తం యాదగిరి, గంధం హితేష్, పత్రి యాకస్వామి, గంధం కిషోర్, తూర్పాటి సంపత్, పత్రి పరమేశ్వర్, కొండపల్లి రమేష్, మోటం సురేష్, కొండపల్లి కుమార స్వామి, సాంబయ్య, రాజేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీమణి కవిత కుమారి ప్రచారం

హనుమకొండ చౌరస్తా : గ్రేటర్ వరంగల్ పరిధిలోని భీమారం, గోపాల్ పూర్ లలో వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరూరి రమేష్ సతీమణి అరూరి కవిత కుమారి ఇంటిఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ కు ఓటు వేసి అరూరి రమేష్ భారీ మెజారిటీతో



గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు ఆయా డివిజన్లలో చేసిన అభివద్ధిని ఓటర్లకు వివరించారు. మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదిస్తే మరిన్ని అభివద్ధి పనులను చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు ప్రజలు నమ్మవద్దని, మరోసారి కారు గుర్తుకు ఓటువేసి అరూరి రమేష్ ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

పర్వతగిరి : మండలం లోని ఆయా గ్రామాల్లో వడ్లకొండ, రోళ్లకల్, నారాయణపురం, సోమారం, చౌటపల్లి లలో వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం మంగళవారం ఎన్నికల ఇంచార్జీ మెడిశెట్టి రాములు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ కు ఓటు వేసి అరూరి రమేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఇప్పటి వరకు ఆయా గ్రామాలలో చేసిన అభివద్ధిని ఓటర్లకు వివరించారు. మీ అమూల్యమైన ఓటు వేసి అరూరి రమేష్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ అధ్యక్షులు,ఎన్నిల ఇంచార్జీలు, మండల నాయకులు, మహిళలు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఏనుగల్‌లో సర్పంచ్ సంధ్యారాణి, యుగేందర్‌రావు, స్థానిక నాయకులు కలిసి ప్రచారం చేశారు. చౌటపల్లి లో ఎంపిటిసి లావణ్య,సర్పంచ్ ఉమ. చిన్న మాధవరావు,పెద్ద మాధవరావు,వంశీ ఆధ్వర్యం లో 400 మంది మహిళలు,300 మంది పురుషులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే మండలం లోని అన్నారం షరీఫ్, రోళ్లకల్,చింత నెక్కొండ, సోమారం, మొత్యా తండా గ్రామాల్లో ఆయా గ్రామాల స్థానిక నాయకులు,కార్యకర్తలతో గడపగడపకు వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహించారు.

పశ్చిమ అభ్యర్థి దాస్యంకు మద్దతు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం

నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలో కులాల కులాలకతీతంగా బీసీలందరూ ఐకమత్యంతో బీసీల ఓట్లు బీసీలకే వేయాలని బీసీ ముద్దుబిడ్డ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ ఎస్ అభ్యర్థి దాస్యం వినయ భాస్కర్ కే మా పూర్తి మద్ద తు ఇస్తామని బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుల వడ్ల కొండ వేణుగోపాల్‌గౌడ్ అన్నారు. మంగళ వారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో విలేకరులతో మాట్లాడారు. ఈసం దర్భంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాటా్లడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీసీ సంక్షేమ సంఘం దాస్యం వినయ్ భాస్కర్ కు పూర్తి మద్దత్తు ఇస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమలో రెడ్డి వర్సెస్ బీసీ ల మధ్య పోటీ నడుస్తుందని, వరంగల్ పశ్చిమ నియోజ కవర్గంలో 2 లక్షల 70 వేల ఓట్లు ఉన్నాయని, వీటిలో 60 శాతం ఉన్న బీసీలకు 5శాతం ఉన్న రెడ్డి కులస్తులకు పోటీ నడుస్తు ందన్నారు. ఈ పోటీలో 60 శాతం ఉన్న బీసీలే అంతిమంగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో దాదాపు 1లక్ష 60 వేలు బీసీల ఓట్లు ఉన్నాయని, బీసీల ఓట్లు బీసీలకే వేసుకొంటే



దాస్యం వినయ్ భాస్కర్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యకులు, పద్మశాలి హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, బీసీ మహిళ సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి అరుంధతి, బీసీ విద్యావంతుల వేదిక హన్మకొండ జిల్లా అధ్యక్షులు డా.చిర్ర రాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు జనగాం శ్రీనివాస్, కాసగాని అశోక్, తంగళ్ళపల్లి రమేష్, ఎరుకొండ పవన్, కొల్లూరి శ్రీనివాస్, సురేష్, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకే ఓటేద్దాం.. అరూరినే గెలిపిద్దాం



నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నల కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిందామని వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి పాలకుర్తి సారంగపాణి పిలుపునిచ్చారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణం లోని 7వ డివిజన్ వడ్డెర కాలనీ లో మాజీ జెడ్పిటీసీ పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు , 3 వ తారీఖున మళ్లీ అధికారం లోకి వచ్చాక ప్రవేశపెట్టబోయే పథకాల గురించి వివరిస్తూ, వీవీ ప్యాడ్స్ లోని సీరియల్ నంబర్ 1 లో ఉన్న మన వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ ని అందించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ పిన్నింటి వెంకటేశ్వర రావు, డివిజన్ అధ్యక్షుడు ఏలికట్టే యాకయ్య, యువజన విభాగం అధ్యక్షుడు తిరుపతి సురేష్,బూత్ కన్వీనర్ అలకుంట సుధాకర్, కో కన్వీనర్ ఈలబెల్లి ఆనందం, బి ఆర్ ఎస్ నాయకులు బొంత కాంతం, పడిశాల సతీష్, వకీలు సోమయ్యా, బండారి రమేష్, మోటపోతుల మనోహర్, ఏలికట్టే సుభాష్, బొంత సోమయ్య, బొంత రవి, చెరిపెల్లి అజయ్, ఏలికట్టే నరేందర్, పెసరు సది, బొంత సుధాకర్, ఈరెల్లి ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతల దాడులు

రోడ్డు పైన వెళ్తున్న తన కారును ఆపి దౌర్జన్యం చేశారని

కాంగ్రెస్ నాయకుడు సదానందం ఆరోపణ



నవతెలంగాణ-మట్టెవాడ

బీఆర్ఎస్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపనేని నరేందర్ అతని అనుచరులు రాత్రి సమ యంలో దాడులు చే శారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కంకల సదా నందం ఆరోపిస్తూ మంగళవారం విలేకరుల కు తన గోడును తెలియజేశారు. సోమవారం రాత్రి రోడ్డు మీద వెళ్తున్న తమ కారును, బలవంతంగా అడ్డు వచ్చి, కారు ఆపి, బారాస ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపనేని నరేందర్ కారును తన కారు ముందు పెట్టి, తన అనుచరులు మడిపెల్లి అరుణ్, పోచంమైదాన్ చిన్న, రాంకీ కార్లు దిగి, వారి చేతులతో తన కారు డోర్లను గుద్దుతూ, కారులో డబ్బులు ఉన్నాయంటూ చెక్ చేసి, చివరికి ఏమిలేవని వెళ్లిపోయారని అన్నారు పోతూ పోతూ, ఇంతేజార్గంజ్ సీఐ కి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిన నన్నపనేని క్షణాల్లో సంఘటన స్థలానికి చేరుకున్న సదరు సీఐ పోలీస్ వాహనంలో నుండి బైరి వంశీ అనే రౌడీషీటర్ బయటకు దిగి, పోలీసుల సమక్షంలోనే తన పైన దాడికి పాల్పడటం జరిగిందని తన గాయాలను చూపుతూ తెలియజేశారు.బైరి వంశీ దాడి చేస్తుంటే పోలీసులు చోద్యం చూసినరని దెబ్బల వల్ల గాయపడిన తనను ఎంజీఎం ఆసుపత్రికి తీసు కు వెళ్ళగా చికిత్స చేసుకొని తన బాధను ప్రజలకు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు.

దాడికి పాల్పడిన బైరి వంశీ పైన కేసు నమోదు చేయాలని, అలాగే ఓటమి భయంతో దాడికి ఉసిగొల్పిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నన్నపనేని నరేందర్ పైన, కార్పొరేటర్ సురేష్ జోషి, చిన్న, రాంకీ యాదవ్, మడిపెల్లి అరుణ్, సాల గణపతి, ఇట్యల రాజుల పైన కేసు నమోదు కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

పెరుమాండ్లగూడెంలో విదేశీయుల పర్యటన



నవతెలంగాణ-ఐనవోలు

బాలవికాస ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ సునీతరెడ్డి ఆధ్వర్యంలో ఐనవోలు మండలంలోని పెరుమాండ్లగూడెం గ్రామంలో రికవరీ యాక్షన్ హ్యుమానిటేషన్ అండ్ మేనేజ్మెంట్ ఏజెన్సీ సంస్థ శ్రీలంక, మొబైల్ క్రెంచెస్ సంస్థ మహారాష్ట్ర నుండి గ్రామ వికాస ఫౌండేషన్ సంస్థ- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుండి మొత్తం17 మంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సేంద్రియ వ్యవసాయం చేసే రైతులను కలిశారు. సేంద్రియ వ్యవసాయ సాగు విధానం, కాషాయల తయారీ, పంట ఉత్పత్తుల అమ్మకాలు సేంద్రియ పంటల మార్కెటింగ్ గిట్టుబాటు ధరలు తదితర అంశాల గురించి వివరాలుఅడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఒంటిమామిడిపెల్లి లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాల యజమాన్య కమిటీని వివరాలు అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వంగాల శ్రీరామ్ , కోఆర్డినేటర్ అరూరి మహేందర్ ,రమాదేవి,సేంద్రియ గ్రూప్ లీడర్ కూస చిరంజీవిరెడ్డి, రైతులు తక్కళ్లపెల్లి యుగంధర్ రావు, పిడుగు రాజు (పాంటిగ్),వరగంటి సంపత్ , పెండ్లి శ్రీనివాసరెడ్డి, తాళ్లపెల్లి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం



నవతెలంగాణ-వరంగల్

బల్దియా లో సుదీర్ఘ కాలం హార్టికల్చర్,హెల్త్ విభాగాల్లో సేవలు అందించి పదవి విరమణ పొందనున్న బరిగేల రాములు (మాలీ),సీ హెచ్ ఉప్పలయ్య(పారిశుధ్య కార్మికులు) లను బల్దియా ప్రధాన కార్యాలయం, మెప్మా భవనం సమావేశ మందిరం లో జే ఏ సి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పదవి విరమణ పొందు తున్న సిబ్బందిని జే ఏ సి కార్యవర్గ సభ్యులు, అధికారులు శాలువాలతో సత్కరించి మేమొం టో అందజేసి ఈ సందర్భం గా వారు అందించిన సేవలను కొనియాడారు.ఇట్టి కార్యక్రమం లో హెచ్ ఓ రమేష్,టీ పీ ఆర్ ఓ రాజేష్ కుమార్,జే ఏ సీ అధ్యక్షులు గౌరీ శంకర్,సభ్యులు రాజారాపు భాస్కర్,బొట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం నవంబర్ 29, 2023 www.navatelangana.com

ఘనంగా జ్యోతిరావుపూలే వర్ధంతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే భరత మాత ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపు మాపడానికి కృషిచేసిన సంఘసంస్కర్త, మహిళా విద్యాభివద్ధికి సేవ చేసిన మార్గదర్శి అని ఈ సందర్భంగా నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, జిల్లా అధ్యక్షులు అంబాల ఆనంద్, మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజ్, అంబాల రవీందర్, మేకల రవీందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు .

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత : సీపీ



నవతెలంగాణ-శాయంపేట

నేటి ఆధునిక యుగంలో ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరు తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు అనుదీప్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శివలింగానికి పంచామత అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం చేశారు. పరకాల రూరల్ సీఐ మల్లేష్ సిపిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లేష్, ఎస్సై దేవేందర్, సిబ్బంది, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

అరూరికి అండగా ఉంటాం.. కారును గెలిపిస్తాం





- **వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ**

నవతెలంగాణ-వర్ధన్నపేట

టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు అండగా ఉంటూ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తామని వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ అన్నారు. మంగళవారంతో ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని రెండవ డివిజన్ కౌన్సిలర్ తోటకూరి రాజమణి ఆధ్వర్యంలో రెండవ డివిజన్ ప్రజలు ఆరూరికి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ డివిజన్లో కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు గులాబీ పార్టీకి అధికారం ఇస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ నేతత్వంలో రాష్ట్రన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. 24గంటల కరెంట్, రైతు భీమా ఇస్తూ రైతులను, కళ్యాణలక్ష్మి ఇస్తూ మహిళలను, పెన్షన్లు ఇస్తూ వద్దులు, వికలాంగులను, ఆదుకోవడమే గాక అనేక సంక్షేమ,అభివద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. 50 ఏళ్లు పాలించిన పార్టీలు ప్రజల సంక్షేమం పట్టించుకోక, కమిషన్లకే పరిమితం అయ్యారని కానీ 9ఏళ్ల బీఆర్ఎస్ పార్టీ అధికారంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తమ పార్టీ పని చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ, కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు రాగానే కొత్త బిచగాడిలా ప్రతిపక్ష నాయకులు గ్రామాల మీద పడి ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని వారిని తరిమికొట్టి, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మీ కష్ట, సుఖాల్లో భాగస్వామ్యం అయ్యే లిఅరూరినిలి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రఫీ, తోటకూర శ్రీధర్, ముంజ కష్ణ, తిరుపతి సురేష్, డాక్టర్ కొండేటి శ్రీనివాస్, పుల్లాచారి, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే అరాచకమే : పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

కాంగ్రెస్ కు ఓటేస్తే అరాచకానికే మద్దతు ఇచ్చినట్లు అవుతుంది..ఐదేండ్ల పదవీ కాలంలో 20 యేండ్లలో లేని అభివృద్ధి చేశా..మరోసారి అవకాశం ఇస్తే ఇంతకు రెట్టింపు స్థాయిలో సేవలందించి రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ప్రశాంతతను కోరుకుంటున్నారన్నారు. 30 ఏళ్ల పదవులు అనుభవించిన కాంగ్రెస్ అభ్యర్థి నియోజకవర్గానికి చేసిన అభివద్ధి ఎంటో చెప్పాలన్నారు.కేసీఆర్ ను, తనను విమర్శించే నైతిక హక్కు వారికి లేదని స్పష్టం చేశారు. ఐదేండ్లకో మారు కన్పించే వారి పట్ల ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. విజ్ఞతతో విలువైన ఓటును నియోజకవర్గ అభివద్ధికి మద్దతుగా ఉపయోగిస్తారనే విశ్వాసం ఉందన్నారు. ఇందుకు 21రోజుల పాటు ఎన్నికల ప్రచారంలో జనం అడుగడుగునా నీరాజనాలు పలకడమే నిదర్శనమన్నారు. జిల్లా ఆసుపత్రి, మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేయాలంటే, పాకాల, రంగయ చెరువు ఆయకట్టు కాల్వల ఆధునీకరణ.. పట్టణం ఆదర్శవంతంగా తీర్చిదిద్దాబడాలంటే మరోసారి ఓటేసి గెలిపిస్తేనే సాధ్యమవుతుందన్నారు. అనునిత్యం అందుబాటులో ఉంటూ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడిన తనను ఓటేసి ఆశీర్వదించాలన్నారు. ఇక్కడ తాను ఎమ్మెల్యే గా , అక్కడ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే మరిన్ని పథకాలు వస్తాయన్నారు. ఖచ్చితంగా ఎమ్మెల్యే గా రెండో సారి అసెంబ్లీ కి పంపిస్తారనే విశ్వాసం ఉందన్నారు. గతంలో వచ్చిన మెజార్టీని అధిగమించి 51 వేల మెజార్టీతో విజయం సాధిస్తాననీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామానికి, తండాకు చేసిన అభివద్ధి వివరించా, ప్రతి పల్లెకు కోటి రూపాయల వరకు నిధులు మంజూరు చేశానని, ఎమ్మెల్యే కాక ముందు నుండి ఇప్పటి వరకు 670 కిలో మీటర్ల రోడ్లు తెచ్చానని తెలిపారు.

రైతులకు నకిలీ విత్తనాల బెడద లేకుండా చేశాననీ, రైతులు పండించిన దిగుబడులు కొనుగోలు, మద్దతు ధర ఇప్పించడం కష్టపడ్డానని గుర్తు చేశారు. 60 యేండ్లలో ఎవరు చేయని విధంగా సాగునీటి రంగంలో పాకాల, రంగయ్య చెరువు నింపామన్నారు. గిరిజన రైతులకు అటవీ హక్కు పత్రాలను అందిచామన్నారు. 59 పల్లె దవాఖానలు ఏర్పాటు చేశామని, 450 పడకల జిల్లా ఆసుపత్రి నిర్మాణం తుది దశకు చేరుకుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు అటానామస్ గుర్తింపు తెచ్చాననీ, ఏడు గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్యా వసతి అవకాశాలను కల్పించామన్నారు. రూ.80 కోట్ల తో లక్ష మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మించామన్నారు. వడగండ్ల వానలతో అపారంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి రూ.56 కోట్ల 44వేల మంది రైతులకు పంట పరిహారం అందించామన్నారు. కాంగ్రెస్ నాయకులు కూడా చెక్కులు తీసుకున్న వారిలో ఉన్నారని గుర్తు చేశారు. కరోనా సమయంలో ఫ్రీ ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి వందలాది మందిని కాపాడుకున్నామని తెలిపారు. 8500యూనిట్ల రక్త సేకరణ చేసి నర్సంపేట నియోజకవర్గం ప్రజలు రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ప్రజలకు మొఖం చూపించింది లేదని, ప్రజలు విపత్కర పరిస్థితుల్లో, కరోనా వంటి కష్టకాలంలో, రైతులు సర్వంకోల్పోయి నష్టపోయిన సమయంలో పత్తా లేకుండా పోయి ఈ రోజు ఓటు కోసం మొసలి కన్నీరు కార్చుతున్నాడనీ విమర్శించారు. ఇలాంటి నాయకులు అవసరమా కాదా ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

ప్రతిపక్ష నాయకుడు మరోనేత ఇద్దరు ఒక్కటై తనను విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ప్రజలు ప్రశాంతతను కోరుకుంటున్నారని , హత్యారాజకీయాలు కాదన్నారు. నాపై ఆరోపణలు చేసిన వారు జైలుకెందుకెల్లారో ముందు ప్రజలకు చెప్పాలని హితవు పలికారు.

ఐదేండ్లలో ప్రజల సమస్యల పట్ల అధికార ప్రతిపక్ష పాత్ర నేనే పోషించానన్నారు. చేపట్టిన పనుల్లో తప్పులు ఉంటే సవరణ చేసుకునే అవకాశం ఇవ్వలన్నారు. నర్సంపేటలో మరింత అభివద్ధి చేసేందుకు ముందుకు వెళ్లాలంటే మరో సారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

అట్లాంటాలో భారతీయ రైతు మృతి

- **పండుగ పూట గంటూర్‌పల్లిలో విషాదం**
- **కన్నీరు మున్నీరుగా కుటుంబ సభ్యుల రోదనలు**
- **మృతదేహం కోసం బంధువుల ఎదురుచూపులు**



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని గంటూర్‌పల్లికి చెందిన పెద్ది గోవర్దన్‌రెడ్డి అనే రైతు సోమవారం కార్తీకపౌర్ణమి రోజు అట్లాంటాలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే... హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం గంటూర్‌పల్లికి చెందిన పెద్ది గోవర్దన్‌రెడ్డి కవిత దంపతులు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వారికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమారుడు వంశీక్రిష్టారెడ్డి ఉన్నత చదువుల కోసం న్యూయార్క్ వెళ్లి అక్కడే ఎంఎస్‌సీ చదువుతున్నాడు. ఈ క్రమంలో గోవర్దన్‌రెడ్డి తన కుమారుడు వంశీక్రిష్టారెడ్డిని చూసేందుకు నవంబర్ 4వ తేదీన వెళ్లాడు. అక్కడే తన కుమారుడి వద్ద 10 రోజు లు ఉండి తిరిగి ఇంటికి వచ్చేందుకు సిద్ధపడ్డాడు. అక్కడే ఉన్న తన స్నేహితుడిని కలిసేందుకు అట్లాంటా వెళ్లాడు. సోమవారం రాత్రి తన మిత్రుడితో కలిసి షాపింగ్ కోసం మార్కెట్‌కు వెళ్లగా అక్కడే జరిగిన రోడ్డు ప్రమాదంలో గోవర్దన్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. గోవర్దన్‌రెడ్డి మృతి విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అక్కడి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం భారతదేశానికి మృతదేహాన్ని పంపించేందుకు వారం నుంచి రెండు వారాలు పడుతుందని అక్కడి అధికారులు చెబుతున్నారు. గోవర్దన్‌రెడ్డి మృతితో భార్య కవిత, కూతురు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అతని పార్థీవదేహం భారతదేశానికి భారత ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని సహకరించాలని గంటూర్‌పల్లి గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.

బాధిత కుటుంబానికి ఉప సర్పంచ్ చేయూత

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన నడిగొట్టు సమ్మక్క అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీ దైనంపల్లి జమున, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్‌లు మంగళవారం బాధిత కుటుంబాన్ని సందర్శించి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి బియ్యం అందజేశారు. వారి వెంట నాయకులు దైనంపల్లి కరణ్‌బాబు, పాపయ్య, మారపల్లి మోహన్, బత్తుల కార్తీక్, వినుకొండ శంకరాచారి, గాజె రాజేందర్‌లు పాల్గొన్నారు.

నేను గెలిస్తే విజయోత్సవ యాత్ర ... ఓడిపోతే శవయాత్ర

- **ప్రచారంలో బీఆరఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడికౌశిక్‌రెడ్డి**



నవతెలంగాణ-కమలాపూర్

నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే విజయోత్సవ యాత్ర చేస్తా. నేను ఓడిపోతే మా శవయాత్రకు రండి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రచారంలో భాగంగా కమలాపూర్ బస్టాండ్ కూడలి వద్ద బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే డిసెంబర్ 3న విజయయాత్రగా వస్తానని నేను ఓడిపోతే మా ముగ్గురి శవయాత్రలకు మీరు రావాల్సి ఉంటుందన్నారు. ముచ్చటగా మూడవసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయే అని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఉచిత కరెంటు, రైతుబంధు రైతుబీమా వంటి పథకాలు ప్రవేశపెట్టాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంట్ కష్టాలు తప్పవని రైతుల గోసపడతారన్నారు. రెండేళ్లలో మాజీ మంత్రి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తట్టెడుమట్టి పోయలేదని మండిపడ్డారు. ప్రజలు ఆయన మొసలి కన్నీరు చూసి మళ్లీ ఓటు వేసి మోసపోవద్దన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కమలాపూర్‌ను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కు ఏడుసార్లు అవకాశం ఇచ్చారని ఒక్క సారి నాకు అవకాశం ఇవ్వాలని ప్రజలను వేడుకున్నాడు. ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ప్రజలను అవ్వ, తల్లి నీకు దండం పెడతా నీ కడుపులో తలపెట్టి అడుగుతున్నా... శిరస్సు వంచిదండం పెట్టి అడుగుతున్న ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వమని ఓటు వేయమని ప్రాధేయపడ్డాడు. పాడి కౌశిక్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు పలువురు అనేక రకాలుగా చర్చించుకుంటున్నారు. గెలుపోవటములు సహజంకానీ ఓటు వేయకపోతే నేను చనిపోతానని అనడం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. డిసెంబర్ 3న విజయోత్సవ ర్యాలీ లేదా శవయాత్రాన ఏమి జరుగుతుందో అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఫలితం రావాలంటే మరొక్క ఐదు రోజులు ఆగాల్సిందే అని చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, జెడ్పీటీసీ కళ్యాణి లక్ష్మణరావు, సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతిరెడ్డి, వైస్‌ఎంపీపీ శైలజ అశోక్, ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- **ప్రముఖ సామాజికవేత్త కూరపాటి వెంకటనారాయణ**



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ జిల్లాలోని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ వెంకటనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ ఉమ్మడి జిల్లా పౌర సమాజం ప్రొఫెసర్ వెంకట్‌నారాయణ ఆధ్వర్యంలో హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజలు తమ విలువైన ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశా రు. ముఖ్యంగా మన ఓరుగల్లు పట్టణంలో అతి తక్కువ పోలింగ్ నమోదు జరుగుతున్నదని, పట్టణాల్లో మధ్యతరగతి, ధనవంతులు, అదే విధంగా సీనియర్ సిటిజన్స్ ఓటింగ్ లో పాల్గొనక పోవడం వల్ల డబ్బు, మద్యం ఇతర భ్రమలు కల్పించిన వారే గెలిచి తిరిగి ప్రజలను దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చినట్లు అవుతున్నదని, ఓటింగ్ శాతం పెరగకపోవడం వల్ల అక్రమార్కులు మాత్రమే ఎన్నికయ్యే అవకాశం ఉందన్నారు.భూ దందాలు, అవినీతి, అక్రమాలు, కార్పొరేట్ వ్యాపారాలు, సంపాదించుకోవడంలో ఎన్నికైన నాయకులు శ్రద్ధ చూపిస్తున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదు. ప్రజాస్వామ్యం రక్షించబడాలని పిలుపునిచ్చారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అత్యధిక సంఖ్యలో ఓటర్లు ఎన్నికల్లో పాల్గొనడం వల్ల ప్రజాస్వామ్యం మరింత పటిష్టం కావడానికి ఉపయోగపడుతుందని వక్తలు మాట్లాడారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటర్లు చైతన్యవంతం కావాలని నిజాయితీపరులను ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు కూరపాటి వెంకటనారాయణ, సోమ రామ్మూర్తి, పుల్లూరు సుధాకర్, ఎం మల్లారెడ్డి, చింతం ప్రవీణ్ మండల పరుశురాములు, చింతకింది కుమారస్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

హసన్ పర్తిలో భారీగా మద్యం పట్టివేత

- **రూ. 1.81 లక్షల మద్యం బాటిళ్లు స్వాధీనం**



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రం హసన్ పర్తిలో మంగళవారం రాత్రి ఇన్‌స్పెక్టర్ తుమ్మ శ్రీధర్ ఆదేశాల మేరకు పెద్దమ్మ బైసన్ అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపుపై ఎస్సైరా, ఎండీ. వలీ నేతత్వంలో పోలీసులు దాడులు నిర్వహించాం^ు. ఈ దాడులలో రూ.1.81 లక్షల అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఇన్ స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు.

వంద రోజుల్లోనే గ్యారెంటీ పథకాల అమలు



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల పట్ల ప్రజల్లో విశ్వాసం నెలకొందని, అధికారం చేపట్టిన 100 రోజుల్లో గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్ అన్నారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారులో గుడిసెలు వేసుకున్న ప్రాంతం నుండి గుడిసె వాసులతో కలిసి శాయంపేట అంబేద్కర్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావును గెలిపించాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, యూత్ మండల అధ్యక్షులు డిజే నాగరాజు, చింతల రవిపాల్, మారపల్లి బుజ్జన్న, కట్టయ్య, రాజు, బాసాని లక్ష్మీనారాయణ, సదాశివుడు, రవి, మార్కండేయ, వెంకటరమణ, సాదిక్, రఫీ, సీపీఐ నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్, మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరికొండ రమేష్ కాంగ్రెస్‌లో చేరిక

భూపాలపల్లి నియోజకవర్గ భారతీయ స్వదేశీ కాంగ్రెస్ జాతీయ పార్టీ అభ్యర్థి సింగిరికొండ రమేష్ గుప్తా మంగళవారం ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, నాయకులు బాసాని లక్ష్మీనారాయణ, సదాశివుడు, మారపల్లి రవీందర్, ఎండి.సాధిక్, వెంకటరమణలు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు ప్రతీ ఒక్కరు సహకరించాలి : సీఐ



నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని పరకాల రూరల్ సీఐ మల్లేష్ అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో ఒకరిపై మరొకరు వ్యక్తిగత దూషణలు చేసినా, రెచ్చగొట్టేలా పోస్టులు చేసినా, సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే డయల్ 100 కు కాల్ చేసినా, స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించినా చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు డబ్బులు, మద్యం పంపిణీ చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల వద్ద నలుగురికి మించి గుమికూడి ఉండవద్దని సూచించారు. పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల దూరంలో రాజకీయ నాయకులు బూత్ ఏర్పాటు చేసుకోవడానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుండి పర్మిషన్ తీసుకోవాలన్నారు. ఎన్నికలలో ఎవరికైనా ఏ సమస్య తలెత్తినా పోలీసులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించుకోవాలని, వ్యక్తిగత దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మల్లేష్ హెచ్చరించారు.

ఉపాధి పనుల వద్ద బీఆర్‌ఎస్ ప్రచారం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల వద్దకు స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పసుల ప్రవీణ్‌లు వెళ్లి ఎమ్మెల్యే గండ్రను గెలిపించాలని ఉపాధి కూలీలకు విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులు ఎక్కడ గుమికూడి ఉంటారో అక్కడే నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం స్థానిక నాయకులు ఉపాధి పనుల ప్రదేశాల వద్దకు వెళ్లి కూలీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మిషన్ భగీరథ, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు, సాగునీరు, ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి తదితర పథకాలపై కూలీలకు వివరించారు. ఎమ్మెల్యే గండ్ర హాయంలో పత్తిపాక గ్రామంలో జరిగిన అభివద్ధిని వివరించారు. ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు తుడుం వెంకటేష్, కత్తి ఓదెలు, పోతుగంటి వంశీలు పాల్గొన్నారు.

అమ్మా.. నాన్న.. ఇవ్వండి ఓటు హామీ!

- **కస్తూర్బాలో తల్లిదండ్రుల హామీ పత్రాల సేకరణ**



నవతెలంగాణ-హసన్‌పర్తి / నయింనగర్

ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో నిజాయితీగా ఓటు వేస్తామని అమ్మా.. నాన్న.. మీరు మాకు హామీ ఇవ్వండి! అని తల్లిదండ్రులను పిల్లలు వేడుకుంటూ, వారి నుంచి సంతకంతో కూడిన హామీ పత్రాన్ని తీసుకునే వినూత్న కార్యక్రమాన్ని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ, భారతి చారిటబుల్ ట్రస్ట్ చేపట్టింది. మండలంలోని చింతగట్టు క్యాంపు సమీపంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ స్వప్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోగల, నిజాయితీ గల నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. పౌరుని అస్తిత్వానికి ప్రతీక ఓటు అని, ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. తల్లిదండ్రులను ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యం చేసే కార్యక్రమంలో ప్రతి విద్యార్థి భాగస్వాములై అత్యధిక ఓటింగ్ శాతాన్ని మన జిల్లా సాధించేలా చూడాలని కోరారు. అనంతరం తల్లిదండ్రులు తప్పనిసరిగా ఓటు వేయాలని మాకు హామీ ఇవ్వండి అనే కరపత్రాలను అతిథులు ఆవిష్కరించి ఆయా ప్రాంతంలో గల స్కూలు విద్యార్థులకు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, అధ్యాపక బందం సభ్యులు జ్యోతి, అరుణ, వినోద, మౌనిక, మమతలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్బిట్‌లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 65వ డివిజన్ పరిధి ఎల్లాపూర్ శివారు ఆర్బిట్ ఈటెక్నో స్కూల్‌లో మంగళవారం ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు సామాజిక బాధ్యతగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 30వ తేదీన నిర్వహించబోయే అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఓటు హక్కును వినియోగించుకునే విధానం గురించి, బ్యాలెట్ బాక్సులు, ఈవీఎం మిషన్లకు మధ్య అవి పనిచేసే విధానాన్ని తెలియజేస్తూ కళ్లకు కట్టినట్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ చిట్టిరెడ్డి హారికరెడ్డి మాట్లాడుతూ "నోటుకు ఓటు అమ్ముకోవద్దు-సరైన నాయకుడే ముద్దు", 'ఓటు అనే ఆయుధం మన భవిష్యత్తు తరాలకి పూలబాట, రాష్ట్ర భవిష్యత్తును మారుస్తుంది.' అని తెలిపారు. మనం ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా కుల, మత, వర్గ విభేదాలు చూపకుండా, ప్రజలు సరైన అవగాహన తెచ్చుకొని ఒక మంచి నాయకత్వపు లక్షణాలు ఉన్న నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసుదేవరెడ్డి, స్వప్న, కళ్యాణి, సారంగపాణి, సింధు, అశోక్ రెడ్డి, రామ్‌కుమార్, వెంకటేష్, శశికుమార్, హరీష్‌కుమార్, రూపదేవి , శ్రీకాంత్, శ్వేత, ప్రశాంత్, శ్వేత, శ్రీనివాస్, రాకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.